జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 69 సంచిక 29
22-7-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ఇది వెంగళరావును వెల్లిపర్చడంకాదు-కాంగ్రెస్ సంస్థను భ్రష్టు పట్టించడమే!



''వెంగళరావు ముర్దాబాద్''
''వెంగళరావు జిందాబాద్''

ఏఐసిసి కార్యదర్శి శ్రీ జగన్నాథ పహాడియా: కేంద్రమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంగళరావుగారితో కలిసి హైదరాబాదు బేగంపేట విమానాశ్రయంలో దిగినప్పుడు సుస్వాగతం పలికిన పరస్పర విరుద్ధ నినాదాలివి! తెలుగుదేశం వారో, లేక మరొక ప్రతిపక్ష పార్టీవారో

> పహాడియా ముందు
> పి. జనార్దనరెడ్డి
> అసభ్య ప్రవర్తన-
> విజయభాస్కరరెడ్డి
> ప్రోత్సాహం!

చేసిన ప్రదర్శనకాదిది; సిగ్గుఎగ్గు, మాన మర్యాదలు వదలిపెట్టిన, కాంగ్రెసునాయకులుగా చెలామణిఅయ్యే పెద్దమనుషుల జుగుప్సాకరమైన చేష్టలివి! ఇంతకంటే విచారకరము, విస్మయము కల్గించే విషయం-అసహ్యకరమైన ఈ పద్ధతులను మందలించి నిరోధించడానికి ప్రయత్నించవలసిన పెద్దనాయకులుగా చెలామణి అయ్యేవారు తమాషాచూస్తూ, ఆనందిస్తూ నిలబడివుండడం! కాంగ్రెసువాదుల ఆత్మహత్యా సదృశమైన ఈ ప్రవర్తనకు తన నోట్లో తాను పూసుకొనిపోయివుంటాడు. పహాడియా!

''ముర్దాబాద్'' నినాదాల నాయకుడు హైదరాబాదు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శాసనసభ్యుడు అయిన పి. జనార్దనరెడ్డి; ''జిందాబాద్'' బృందం అధిపతి ప్రదేశ్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి వి. హనుమంతరావు. అసహ్యకరమైన, కాంగ్రెస్

> పరిశీలకుల
> ప్రహసనంతో
> వెంగళరావును
> చావకుండా
> బ్రతకకుండా
> హింసపెడుతున్నారు!

వాదులందరికీ అప్రతిష్ఠాకరమైన ఈ ప్రదర్శనలను వారించకుండా వినోదిస్తుండిన పెద్దమనుషులు మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి, మాజీమంత్రి కొణిజేటి రోశయ్యగారలు. ఈ ఇద్దరూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు అర్రులు చాస్తున్న వారు! ఈ పరస్పర విరుద్ధవర్గాల ప్రదర్శనలు,నినాదాలు, అట్టంకులవల్ల పహాడియా-వెంగళరావుగారలు విమానాశ్రయం నుండి మామూలుమార్గాన రావడానికి వీలు లేక ప్రక్కదారి పట్టవలసివచ్చిందట. వీరిని కాంగ్రెస్ వాదులుకాదు; రౌడీమూకలు అనడం సముచితం!

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వెంగళరావును తొలగించి వేరొకరిని నియమించాలనే ఆందోళన చాలకాలంగా జరుగుతున్నది. లోలోపల అణగివుండిన ఈ ఆలజడి, అధిష్ఠానవర్గం మార్పుకు సుముఖంగా వుందని, తగిన ప్రత్యామ్నాయపు అభ్యర్థి కోసం అన్వేషణ జరుపుతున్నదని బహిర్గతమైనప్పటినుండి వెంగళరావు వ్యతిరేకుల ఆందోళన వుధృతమైంది. స్వర్గీయ పటేల్, రామచంద్రన్, పహాడియాలు అధిష్ఠానవర్గం ప్రతినిధులుగా కొత్త అధ్యక్షుడుగా ఎవరైతే బాగుంటుందని రాష్ట్ర కాంగ్రెసువాదుల అభిప్రాయాలు తెలుసుకోదానికి మొదటిదశవ హైదరాబాదు వచ్చిపోయిన తర్వాత అసమ్మతివాదుల ఆందోళన ఒక వుద్యమంగా తయారైంది. రామచంద్రన్ రెండవదశవ రావడంతో మార్పు ఖాయమనే అభిప్రాయం దృఢపడి, పహా

—తరువ 7 వ పేజీలో

> రాజీవ్‌గాంధీ
> నానుడు వైఖరి
> రాష్ట్రంలో
> కాంగ్రెస్‌ను
> క్రుంగదీస్తున్నది!

అధికార్లు, కలెక్టర్‌కు మధ్య పచ్చగడ్డి భగ్గుమంటున్నది!

నెల్లూరుజిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రశాంత మహాపాత్రకు, ఇతర ప్రభుత్వశాఖల అధికార్లు, ఉద్యోగులకుమధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతున్నట్లుంది; పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటూంది. ఉద్యోగాలలో అయితే కలెక్టరు, సిబ్బంది సంబంధాలు తప్పనిస్ఫ బెడంగా వున్నాయని చెప్తున్నారు.

ప్రశాంత మహాపాత్రకు మొదటినుంచి కటువైన అధికారి అనిపేరు. గూడూరు సబ్‌కలెక్టరుగా వున్నప్పుడే ఆయన ఇటు అధికార్లు, అటు అనధికార్లను గడగడ లాడించాడు. చట్టంలోవున్న అధికారాలను నిష్కర్షగా ప్రయోగించి హడల్ సృష్టించాడు. వెల్దుర్తి వెవాంపై ఒక లాలూ

> జాయింట్ కలెక్టర్
> కూడా కినుకతో
> వెళ్లిపోయాడు!

స్థాయి రాజకీయ నాయకున్ని, పైగా న్యాయవాదిని అరెస్ట్‌చేయమని ఆదేశించి సంచలనం సృష్టించిన సాహసి ఆయన.

డి. ఆర్. డి. ఎ. ప్రాజక్టు డైరక్టరుగా కూడా ఒక దఫుకుడను నెల్లూరుజిల్లాకు రుజువుపించాడు.

శ్రీ మహాపాత్ర ఎంత కటువైనవాడో అంత చురుకుదనమూ కల్గినవాడు; అధికార నిర్వహణలో ఎంత తొందరపాటు వుంటో, అంత చిత్తశుద్ధివుంది; సిబ్బందిని ఎంతగా పనిమీద తరుముతాడో తానూ అంతే గొడ్డుచాకిరీ చేస్తాడు; నిజాయితీ విషయంలో నిస్సందేహంగా నిప్పతో సమానుడు. విధినిర్వహణలో యముడికి తమ్ముడికి వెరిచేవాడుకాడు; రాజకీయాలకు

—తరువ 10వ పేజీలో

పినాకినీ తీరం

మేగోరె నీతులు

"Congress Party is not a Private Limited Company to deny membership to those willing to join..." అని అంటున్నాడు శ్రీ మేకపాటి గోపాలకృష్ణారెడ్డిగారు. అంటే సభ్యుడుగా చేరదలచుకున్న ఎవరినైనా నిరాకరించడానికి కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏమీ కాదు అని ఆయన అంటున్నాడన్నమాట. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాకుండే సర్వ సభ్యులకు జనానికి నిలయమైన పబ్లిక్ లిమిటెడ్ కంపెనీయే అనుకుందాంగాని; గోపాలకృష్ణారెడ్డిగారు పై వాక్యానికి ప్రక్కనే ఇంకో వాక్యం చేర్చివుంటే బాగుండేదని పిస్తుంది. ఎవరైనా ఎప్పుడైనా మెడలో కట్టిన మాంగల్యాన్ని తెంచి దానిమొహాన కొట్టి పోవడానికి రావడానికి స్వేచ్ఛవుండే మహాసంస్థ కాంగ్రెస్ అనే మాటకూడా చేర్చివుంటే సముచితంగా వుండేది!

ఇంతకూ మేగోరెగారి ఈ అర్థ్యసపు మాటకు ప్రేరణ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్‌లో చేరకుండా ఎవరో అడ్డుకుంటున్నారని ఆయన అభిప్రాయపడడం. నీతులు వల్లించడం తప్ప ఆ అడ్డుకునే వాళ్ళు ఎవరైంది ఏమైంది ఆయన వివరించడు. పైగా ఆయనే అంటాడు.శ్రీనివాసులురెడ్డి అనవసరంగా ఇంత ఆర్భాటం చేసేబదులు ఆ పార్టీ ఒక్కటే మతాతీత, ప్రాంతాతీత కులాతీత అహింసాయుత పార్టీ కాబట్టిన్నీ, దేశసమైక్యత సమగ్రతలను పరిరక్షించగల పార్టీ కాబట్టిన్నీ తాను కాంగ్రెస్‌లో చేరుతున్నానని ఒక ప్రకటన చేసి చేరిపోయి వుండవలసింది అని మేగోరె అభిప్రాయం వెలిబుస్తున్నారు.

అందరూ కోరింది, కోరుతున్నది గోపాలకృష్ణారెడ్డి కూడా కోరుతున్నారు కాని,ఆయన ప్రత్యేకంగా శ్రీనివాసులురెడ్డి మీద కారుస్తున్న సానుభూతి ఏముంది? శ్రీనివాసులురెడ్డి ఇప్పటికి ఎన్నిసార్లు కాంగ్రెస్ గూటి బయటకుపోలేదు, ఎన్నిసార్లు తిరిగిరాలేదు? ఎన్నిసార్లు కాంగ్రెసును దాని నాయకులను దుర్భాషలాడలేదు ,ఎన్నిసార్లు బ్రహ్మరథం పట్టలేదు? మువ్వయి ఐదేళ్ళ కాంగ్రెస్ సాధించలేని అభివృద్ధి మూడేళ్ల తెలుగుదేశంప్రభుత్వం సాధించింది అని ఎన్నిసార్లు ఎ... చాటలేదు? ఇప్పుడుమళ్ళీ ఎన్నిసార్లు దేశానికి కాంగ్రెసే శ్రీరామరక్షఅని అనడంలేదు? ఎన్నిసార్లు ఒకగుండెకాయలీ ఎన్టీఆర్ సాక్షాత్కరిస్తున్నదనలేదు? నేడు ఎన్నిసార్లు రాజీవ్‌గాంధీ తనకు దైవసమానుడని ప్రకటించలేదు? ఈ వాస్తవాలన్నీ, గోపాలకృష్ణారెడ్డికి తెలియదనుకుందామా? తెలిసీ, కాంగ్రెస్‌పట్ల భక్తిప్రపత్తులు ప్రకటించి చేరిపొమ్మని బుద్ధిచెప్పడం ఎందుకోసం అనుకోవాలి? తాను అజాతశత్రువునని, సర్వప్రియుడ్నని, రాగద్వేషాలకు అతీతమైన దురభిమానాలకు అతీతుడ్ననిపించుకోవాలనే తాపత్రయం వల్లనసుకోవడం పొరపాటవుతుందా?

కాంగ్రెస్‌లో చేరడంలో శ్రీనివాసులురెడ్డికి చిత్తశుద్ధివుంటే ఆయన తినయ్య సేవ అని ప్రత్యేకంగా ఒకపార్టీ పెట్టేవాడు కాదు; ఆ పార్టీ పేరుతో ఆనాటినుండి ఈనాటివరకు పర్యటించేవాడుకాదు; జిల్లా, రాష్ట్రస్థాయి కాంగ్రెస్ సంఘాలను, కాంగ్రెస్ నాయకులను నిర్లక్ష్యం చేసి నేరుగా ఢిల్లీ నాయకులతో మంతనాలు జరిపి, రాజీవ్‌గాంధీతో సమాన హోదాతో కాంగ్రెస్‌లో చేరాలని వులలాటపడివుండే వాడుకాడు; తన పథకం విఫలమైనప్పటికి ఎప్పుడైనా బేషరతుగా చేరడానికి సిద్ధంగా వున్నానని పదేపదే ప్రకటనలు చేసేవాడు కాదు; వేరే పార్టీగా వ్యవహరిస్తూ కాంగ్రెసును, ప్రధాని రాజీవ్ నాయకత్వాన్ని పొగిడేవాడుకాదు;ఎప్పుడోశాసన సభ్యత్వానికి రాజీనామాయిచ్చి గుట్టు చప్పుడుకాకుండా చేరిపోయి ఈపాటికి

—తరువ 10వ పేజీలో

జమీన్‌రైతు

ఎవరు మోసపోతారు?

దయ్యం వేదాంతంపల్లిస్తే ఎట్లావుంటుందో, ముఖ్యమంత్రి రామారావు కులతత్వాన్ని గొంతుచించుకొని నిరసించడం అచ్చంగానే వుంటుంది. కులతత్వాన్ని గూర్చేకాదు అవినీతి, అధికార దుర్వినియోగం, స్వార్థం, పేదవాడి ఆకలి, దరిద్రుడి దీనస్థితిగతులను గూర్చి రామారావు నీతులు వల్లించడం, మొసలికన్నీరు కార్చడంకూడా ఆదేవిధంగా వుంటుంది. స్వాతంత్ర్య పోరాటం, దేశ త్యాగం అంటే తెలియని రామారావుగారికి భగత్‌సింగ్, సుఖదేవ్, మహాత్మాగాంధీ, తిలక్ వంటి మహనీయుల పేర్లు వుచ్చరించడానికికూడా అర్హతలేదు. స్వార్థంతప్ప మరొక వున్నతవిలువ ఎరుగని రామారావు వాగాడంబరంతో పామరజనాన్ని మభ్యపెట్టి పబ్బం గడుపుకొని పోతున్న రామారావు ధర్మపన్నాలు వల్లిస్తే ఎవరు మోసపోతారు?

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు మొన్న హైదరాబాదులో ఒక మాటన్నారు. తెలుగుదేశం అధికారానికి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో కులతత్వం ప్రకోపించింది అని అయనన్నారు. అక్షరాలా నిజమైనమాట ఇది. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చేసిన మహాపచారాల్లో మొదటిది. అన్ని కులాలవారు తమతమ కులాలనుగూర్చి, తమకులం సంఘటితం కావలసిన అవసరాన్నిగూర్చి ఆలోచించుకోవలసిన అనివార్య అవసరాన్ని కల్గించడం; కులద్వేషాలకు దోహదమివ్వడమే! మొన్న విజయవాడలో జరిగిన 'కాపునాడు' ముఖ్యమంత్రి అనుసరిస్తున్న వైఖరి ప్రథమ దుష్ఫలితమే! కాపునాడులాగనే ప్రతి కులంవారు ఈ విధంగానే తమ తమ కులసభలు జరుపుకోరని ఎవరుచెప్పగలరు? ఏకులంవారు తమ కులంశ్రేయస్సును,ఆధిక్యతను నిలబెట్టుకోడానికి ముందుకువస్తే ఏమవుతుంది? తక్కిన కులాలవారందరూ సంఘటితమయ్యేటట్లు అధికారంలో వున్నవారు పరిస్థితులు కల్పిస్తే దాని పరిణామం ఎట్లావుంటుంది? మాజీ తెలుగుదేశం మంత్రి, కాపునాడు నాయకుడు ముద్రగడ పద్మనాభం తక్కిన అన్నికులాలవారితో సంప్రదించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తానని ప్రకటించడంలో అన్నికులాలను సంఘటిత పరచాలనే ధ్వనిలేదా? ఈనాడు రాష్ట్రంలో నెలకొనివున్న వాతావరణంలో అటువంటి కృషి ఫలించినా ఆశ్చర్యం ఏముంది?

కులతత్వాలు, కులాభిమానాలు ఇదివరకూ లేకుండాపోలేదు. ఎన్నికలలో ఆయాపార్టీలు అభ్యర్థులను నిర్ణయించడంలోగాని, అధికారంలో వున్న రాజకీయవాదిగాని, అధికారిగాని తమ కులస్థులకు చేతనైన సహాయం చేయడంలో కులప్రసక్తులు లేకుండాపోలేదు. కాని అది ఏనాడూ హద్దులు దాటలేదు; ఇతరకులాలవారికి కంటకంగా తయారుకాలేదు. అంతేకాదు; కులాభిమానం, కులప్రాముఖ్యత అనేది ఏనాడూ ప్రభుత్వాధినేతల విధానంగా మారలేదు. కాంగ్రెస్ సంస్థపై ఏన్న అధికారంలోవుండీ, వ్యక్తుల అంతరంగాలలో కులతత్వం కుల సహాయకదృష్టివుండీవుండవచ్చు కాని కులంప్రాధాన్యత వహించలేదు; ఇతరకులాలకు ద్రోహంజరగలేదు; ఇతర కులాలనుండి హాహాకారాలు మిన్నుముట్టలేదు. మతాతీత, కులాతీత, ప్రాంతీయ దురభిమానాలకు అతీతంగా వ్యవహరించబట్టే కాంగ్రెస్ ఈనాటికీ ప్రత్యేకమైన జాతీయ పార్టీగా మనగలుగుతున్నది.

తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రులుగావుండి బయటపడిన వారు- మంచివాడని ముఖ్యమంత్రి ప్రశంసలందుకున్న ముద్రగడ పద్మనాభంతో సహా- అధికార దుర్వినియోగం, కుటుంబ పెత్తనం వంటివేకాదు, ముఖ్యమంత్రి కులాభిమానంతో వ్యవహరించిన కొన్ని సాదృశ్యాలు స్పష్టంగా పేర్కొన్నారు. లాజాగా న్యాయ సలహాదారు నియామకం కూడా వివాదాస్పదమైంది. రెండు రూపాయల కిలోబియ్యం, పగంధరకు చీరలు ధోవతులు, బలహీన వర్గాలవారికి శాశ్వత గృహాలు అందుతున్నది ఒక్కకులంవారికేనా అని ముఖ్యమంత్రి అనడం మంచివాదన అవుతుంది. ఆ తారకమంత్రంతోనే పేదవారిని మభ్యపెట్టి, ముఖ్యమంత్రి తాను చేయదలచుకున్నది నిరాటంకంగా చేసుకపోగలుగుతున్నాడనేది అందరికీతెలుసు.

ఏమైనా ప్రభుత్వంమీద, ప్రభుత్వాధిపతిమీద కులతత్వపు అపోహలు ఆరోపణలు అలజడి రావడం శోచనీయం. అటువంటివాటికి నాయకుడనేవాడు అస్కారమే ఇవ్వకూడదు. ముఖ్యమంత్రి తన బలహీనతలను, చెడులను ఇతరులకు, ఇతర పార్టీలవారికి ఆపాదించి, తాను నిష్కళంకుడననిపించుకోడానికి ప్రయత్నించడంకాదు చేయవలసింది; ఆ మచ్చనుమాపుకోడానికి,కులదురభిమానంతో రాష్ట్రవాతావరణం విషతుల్యం కాకుండా తగినవిధంగా వ్యవహరించడం జరగాలి!

జమీన్‌రైతు

22-7-1938

మళ్లీ రష్యా జపాను యుద్ధమా?

ఆ వైపు చీనా జపానుకు యుద్ధం ఎడా తెరిపిలేకుండా జరుగుతుండగా మరో వైపున సోవియట్ రష్యాకు జపానుకు పరిస్థితులు మారాయి. రష్యా సేన మందుకో గ్రంథంమీద విహారం చేస్తున్నాయి.

నెల్లూరులో ప్రధాని రాజగోపాలాచారి ఉపన్యాసం

ప్రధాని సి. రాజగోపాలాచారిగారు పూరి ప్యాసింజరులో 17 తేది ఉదయం నెల్లూరు చేరిరి. ఆ రిక్షా బండ్లగాలో వెడిరి. స్టేషను పేటలోను బజారులోను అంగళ్లు మామిడాకు తోరణములతో పట్టుమీద వ్యతిరేకాభిప్రాయము సూచింప బడెను. 9 గంటలకు కాంగ్రెస్ భవనమునకు వచ్చి కాంగ్రెసు వర్కర్లతో మాట్లాడిరి. మధ్యాహ్నం 3.30 గంటలకు ఉత్తర

50 ఏళ్ల క్రితం ఈ వారం

బోర్డు ప్రెసిడెంటు కొంత మంది సభ్యులతో దర్శించిరి. సాయంత్రం 6.30 గంటలకు వెంకటగిరిరాజాగారి కళాశాల మైదానంలో బహిరంగసభ జరిగెను. రాజాజీగారు ఇంగ్లీషులో ఉపన్యసించిరి. వి. రామయ్యగారు తెలుగున కనువదించిరి. "కాంగ్రెసు నిస్వార్థ రహితముగాను, నిర్మలంగాను వుండబట్టి ప్రతి సంస్థలోను కాంగ్రెసు వారుండాలని కోరుచున్నారు" అని రాజాజీగారనిరి.

3000 మంది వ్యవసాయ కూలీల సమ్మె

నెల్లూరు తాలూకాలోని లోటపల్లి గొలగమూడి, వరకవిపూడి, మామిడిపూడి, పైనంపురం, వేలటూరు, సోమరాజుపల్లి, ముదివర్తిపాళెం మొదలైన గ్రామములలో సుమారు వారము రోజుల నుండి 3000 కూలీలకు పైగా సమ్మె చేయుచున్నారు. వీరి ముఖ్యమైన కోర్కెలు పిచ్చుమంతలు పోవాలని, దొరంబోకులలో తుంగకస్తి, కంప వగైరాలు తెచ్చుకొనుటకు అటంకముండరాదని. గ్రామములలో పండినధాన్యం కూలీలు ఇవ్వాలని కోరుచున్నారు.

మళ్లీ స్కూటర్లమీద పన్నా? సిగ్గుచేటు!

ఘనతవహించిన మనముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారు ఏడాదిన్నర కిందట ద్విచక్ర వాహనాలపై పన్ను రద్దు చేసి, ఇప్పుడు మళ్ళీ హఠాత్తుగా పన్ను విధించడం సిగ్గుచేటైన నిర్ణయం. తుగ్లక్ ప్రభుత్వాన్ని మించిపోయిన దిక్కుమాలిన చేతగానితనానికి ఇదొక నిదర్శనం. మరొక విషయమేమిటంటే అంతకుముందు పూర్తిగా ఏడాదికి కట్టినపన్ను ఆ ఏడాదికి సర్దుబాటుచేస్తాం. మళ్ళీ సంవత్సరంనుంచి పన్నుకట్టబళ్ళేదంటే సరిపోయేది. అట్లాగాక ఫిబ్రవరిలో రద్దు ప్రకటించి; మార్చి పన్నును తిరిగి చెల్లిస్తామన్నారు. ఆ వాగ్దానం ఏమైందో అయిపూ అజా లేదు. ఇప్పటిదాకా తిరిగివ్వనేలేదు. కేంద్రం పెట్రోలురేట్లు పెంచినప్పుడు కానేదో ఒరగబెడుతున్నట్లు ఈ రాయితీ ప్రకటించి, అంతలో తిరిగి విధించడం చూస్తే రాష్ట్రప్రభుత్వం ఎంత దౌర్భాగ్యస్థితిలోవుందో అర్థమౌతుంది. ఇట్లాంటి పిచ్చిచేష్టలు ఇంకా ఎన్ని భరించాలో?

కావలి —ఎల్. సుధాకర రెడ్డి

"జాగ్‌తే రహో"

శివయ్యసేన కాంగ్రెస్ ప్రవేశం
కాంగ్రెస్‌పార్టీకి అవుతుంది ముసలం
వందేళ్ళ చరితకిది మాయనిమచ్చ
పదవికోసమిక శివయ్య రచ్చ
జిల్లా నాయకులకే అవమానం
అభిమానుల తిరుగుబాటు ఖాయం
కాంగ్రెస్ నాయకులూ!
జాగ్‌తే రహో

కలిచేడు -ఎస్. మహబూబ్‌బాషా

సాయిబాబా మందిరం- మండలి వివరణ

జనవాణి (15 జూలై జ. వై.) లో ఒక సాయి భక్తుడు విమర్శనా దృష్టితో వ్రాసిన సూచనను ఆనందంగా స్వీకరించి వివరణ ఇస్తున్నాము. మందిరంలో బాబాసంబంధ పూజాద్రవ్యాలు, ఇతరాలు అమ్మడానికి మొదటిసారి యాలంపాట పెట్టగా సంవత్సరానికి 27 వేల రూపాయలు స్టాలుకు బాడుగక్రింద ఇవ్వడానికి ఒకరిపాట ఖరారుచేస్తే, దానిలో 6 వేలు ధరావతు చెల్లించాడు. కానీ వారు ఇన్నాళ్ళయినా బాకీ డబ్బు చెల్లించలేదు. స్టాలు తెరవలేదు. మేము వ్రాసిన ఉత్తరానికి ప్రత్యుత్తరం వ్రాయలేదు. అందువల్ల ఆ పాట రద్దుచేసి, రెండోసారి పాటపెట్టాము. 12 వేలకు పెట్టగా ఎవరూ పాల్గొనలేదు. విధిలేక రెండోసారికూడా రద్దుచేశాము. తదుపరి చర్య పరిశీలనలోవుంది. ఇప్పుడిక్కడ వున్న అంగళ్ళతో మాకు సంబంధంలేదు. హారతుల విషయంలోకూడా మేము ఎటువంటి లోపాలు చెయ్యడంలేదు. హారతుం సూచికబోర్డు మందిరంలోవుంది; షిర్డీవలె ఇక్కడా పాడిస్తున్నాము. బాబాస్తోత్రాలు, భజనలు, పాటలు నిత్య కార్యక్రమంగా జరుగుతున్నాయి. ఈ విషయంలో అనుమానాలకు తావులేదు; ఎవరికైనా సందేహాలుంటే నేరుగా మమ్మల్ని సంప్రదించి తెల్సుకోవచ్చు.

నెల్లూరు -సాయిభక్తమండలికార్యవర్గం

జనవాణి

అన్న బూడిదగాక ఈ బూడిదకూడానా?

నెల్లూరుపటోజాలో బూడిదజాస్తిగావుంది. స్టోన్‌హౌస్‌పేట వంతెనకు (సర్వేపల్లి కాలువ) తూర్పువైపు హోటళ్ళవాళ్ళు బూడిదతో కాల్వను పూడ్చివేస్తున్నారు. వెంకనే అక్కడ బంకులు వెలుస్తున్నాయి. అన్నే విజయమహల్‌గేటుకు దక్షిణంవైపు రైల్వేకట్ట కిందగోతు వగంగొట్టే బూడిద పోస్తున్నారు. వడవడిగాలికి ఆ బూడిద చుట్టుప్రక్కలవాళ్ళ యిళ్ళంతా నిండిపోతున్నది. మున్సిపాలిటీవారు ఏం చేస్తున్నారో? అన్న ఇచ్చే బూడిదగాక ఈ బూడిదకూడానా?

నెల్లూరు —ఎన్. శ్రీధర్‌రెడ్డి

స్పిన్నింగ్ మిల్లు- ఒక మంచి ఆలోచన

జిల్లా వ్యవసాయం పూర్తిగా వర్షం పై ఆధారపడి వుంటుంది. [illegible] ప్రాంతాల్లో [illegible] వాణిజ్య పంటలు వేసుకోవాలి. [illegible] ... పంట [illegible] ప్రకృతి వైపరీత్యాల వల్ల [illegible] జిల్లా రైతులు, కోటిసేద్యపు రైతులు [illegible] ... అసాధ్యమౌ ప్రయత్నానికి.

[illegible] చక్కెర ఫ్యాక్టరీ [illegible] ... [illegible] ఫ్యాక్టరీ సరిగా

రైతులోకం

పనిచేయకపోవడం, ఫ్యాక్టరీకి తగిన చెరకు ఉత్పత్తి లేకపోవడం, [illegible] ... ఎక్కువ అంటే - ఫ్యాక్టరీ శక్తికి మించిన ఉత్పత్తి జరిగింది. ఇంకో ఫ్యాక్టరీ పెట్టినా

దానికి సరిపోయే చెరకు ఉత్పత్తి జరుగు తున్నది. కోవూరు తాలూకాలో కొన్ని గ్రామాలకు [illegible] ... ఫ్యాక్టరీ మేనేజిమెంటు సరిగాలేక, ఫ్యాక్టరీ యంత్రాలు సరిగా పని చేయక, [illegible] ... అన్ని విషయాల్లో మేలు సుఖము అనే విషయం అందరూ ఒప్పుకుంటారు. అందే నెల్లూరు కోవూరు తాలూకాలలో నాలుగు వేల ఎకరాల రైతులకైనా చక్కెర ఫ్యాక్టరీ వల్ల ప్రత్యామ్నాయ వ్యవసాయమార్గం దొరికి, ఆర్థికంగా వారు నిలబడే అవకాశం కలిగిం దన్నమాట.

చెరకు ఫ్యాక్టరీవలెనే ఇంకా ఎక్కువ

మంది రైతులకు ఆదాయమార్గం చూప గల పరిశ్రమ నెల్లూరులో మరొకటుంది అదే స్పిన్నింగుమిల్లు. దానికి అవసరమైన పత్తిని ప్రస్తుతం [illegible] ... ఈ ఆలోచన స్పిన్నింగ్ మిల్లు కొత్త [illegible] శ్రీ [illegible]

-కొరవ 11 వ పేజీలో

మండేలా - ఓ మండేలా!

-జయంపు కృష్ణ

మా గుండెలు మండేలా
ఓ నెల్సన్ మండేలా!
ఎన్నేళ్ళీ జైలుశిక్ష
ఎన్నాళ్ళీ చెరలశిక్ష??-
శ్వేతుల చెర విడిపించే
స్వేచ్ఛకోరకు ఆఫ్రికా
వేస్తున్నది ప్రతి అడుగు
పిడుగులేదు అది పిడుగు.
నలుపుమీద తెలుపుస్వారి
ఇక చెల్లదు వెరీసారీ
మండే ప్రతిమనిషి గుండె
ఎగిరే స్వాతంత్ర్య జండా.
ఆసేతు రాగి, ఆ నేలమీద
నడిచినాడు మా గాంధీ
అమూర్తి స్ఫూర్తి ఆదర్శం
నిజం నువ్వు మరోగాంధీ.
[illegible] టాలు, [illegible] టాలు
[illegible] నిర్బంధాలూ
నీలో రగిలే జ్వాలని
ఆపలేవు; ఆర్పలేవు.
చెరసాలలో చెల్లులిలా
[illegible]లో గర్జించు నీకు
మానవాళి ప్రతిస్పందన
జన్మదినపు అభినందన.

[దేశ స్వాతంత్ర్యంకోసం దక్షిణా ఫ్రికా జైళ్ళలో మగ్గుతున్న నెల్సన్ మండేలా 70-వ జన్మదినాన్ని (18తేది) పురస్కరించుకొని]

కొళాయి కనెక్షన్‌కు రూ 3500 లా?- గుండె పగుల్తున్నది!

[illegible] నెల్లూరు మునిసిపాలిటీ!

టవున్‌లో ఇప్పుడు కొత్తగా [illegible] కొళాయిలు ఇస్తారట. పాత దరఖాస్తు దారులు రెండువేల రూపాయలు చెల్లించి వుండాలి; కొత్తగా కావలసినవారు 3500 రూపాయలు కట్టాలట. [illegible] ఎట్ల యినా వుండనివ్వండి కాని వింటేనే గుండె పగులుతున్నది! ఇది మునిసిపాలిటీకి చెల్లించే మొత్తం; [illegible] నుండి వచ్చే గొట్టాలు వగైరాలకయ్యే అదనపు ఖర్చు నెత్తినబడుతుంది. మెయిన్ కాస్త దూరంగావుంటే స్వంత కొళాయి పెట్టు కొందామని ఆశపడే అభాగ్యుడు కనీసం ఐదువేలరూపాయల [illegible] వదిలించుకో వలసి వుంటుంది. [illegible] మధ్య తరగతివారికి [illegible] భరించడం సాధ్యమా?

ఇంటిపన్ను, [illegible] పన్ను, లైటుపన్ను మురుగునీరుపన్ను, [illegible] పన్ను, [illegible] వగైరా అపరా [illegible] కొళాయికి ఇంత మొత్తం చెల్లించవలసి రావడం ఏమి న్యాయం? లబ్ధిదారుని నుండి ఖర్చులు తీసు కొని కనెక్షన్ ఇవ్వడానికిలేదా? అది పిలు

పుకుంటే [illegible] పద్ధతిపై [illegible] కోడానికి లేదా? మునిసిపల్ కౌన్సిల్ ఈ సమస్యను [illegible] ఆలోచించడం అవసరం.

ఆర్టీసి బస్టాండులో వీడియో లెందుకు?

[illegible] చేరుకోవడంకోసం [illegible]

సింహపురి

[illegible] ప్రయాణీకులకు వినోద ప్రదర్శన లెందుకు? ఎక్కవలసిన బస్సులో సీట్లు దొరక్క, టిక్కెట్లకోసం మెవర్లాడి నానా కంటాలుపడుతుండే ప్రయాణీకులకు వీడియోలో పాటలు [illegible] ఓపిక వుంటాయా? [illegible] బస్సుకోసం [illegible] సమయంలో ప్రయాణీకులకు [illegible] పోకుండా అప్రమత్తంగా వుండడం, [illegible] బెల్లా తప్పిపోకుండా జాగ్రత్తపడడం.

మన నెల్లూరుటౌన్ ఆర్టీసి బస్టాండులో

—కొరవ 8 వ పేజీలో

6 వేలమంది విద్యార్థులు వీధినపడబోతున్నారు!

విద్యార్థిసంఘాలు ఆందోళనచేయకుండే అన్యాయం జరిగిపోతుంది!

నెల్లూరుజిల్లాలో [illegible] విద్యార్థుల భవిష్యత్ [illegible] ... [illegible] విద్యార్థులు [illegible] పోతున్నారు. కాలేజీలలో సీట్లు దొరకక [illegible] పోతున్నారు.

[illegible] ... ఎం. పి. సి. ఎస్. సీటు సాధించడం [illegible], వి ఆర్ కాలేజీలో

మా ప్రత్యేక విలేఖరి

ఇంటర్మీడియట్ సీటు సంపాదించడం [illegible] ... ఎం. పి. సి. ఎస్. [illegible] ... ఎం. పి. సి. [illegible]

[illegible] ... నెల్లూరుటౌనులో ఇప్పుడు ఆరు కాలేజీలు ఉన్నాయి. [illegible] ... వి ఆర్ కాలేజీలు [illegible] ... నెల్లూరు విద్యార్థులు కాలేజీలు వెతుక్కుంటూ [illegible] ... దుస్థితి ఎప్పుడో దాపురించివుండేది.

ఆయితే తెలుగుదేశం ప్రభుత్వం [illegible] ... ఇంటర్మీడియట్, డిగ్రీ తరగతులలో [illegible] 80 [illegible] ... నైట్ కాలేజీలను [illegible] ... 10 తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో [illegible] ... కాలేజీ ప్రవేశంకోసం విద్యార్థుల సంఖ్య మామూలు

[illegible] ... ఇంటర్మీడియట్ విషయం చూసినా సర్వోదయ కాలేజీలో అన్నిగ్రూపులు కలిపి 640 సీట్లుమాత్రం వున్నాయి. [illegible] 2700 మంది దరఖాస్తు చేశారట. [illegible] కాలేజీలో 400 సీట్లకు [illegible] ... కె. ఎ. సి. జూనియర్ కాలేజీలో 480 సీట్లకు 1570 మంది అప్లికేషన్లు వేశారు. వి. ఆర్. కాలేజీలో ఇంటర్ సీట్ల సంఖ్య

ఎం పి సి, బై పి సి గ్రూపులలో [illegible] అపరిమితం. సర్వోదయలో 120 ఎంపిసి సీట్లకు 656 మంది, 40 బై పి సి సీట్లకు 360 మంది దరఖాస్తు చేశారట. వి. ఆర్. కాలేజీలో ఆయితే ఒక్కసీటుకు 20 మంది [illegible] పోటీపడుతున్నారట. దీని ఫలితంగా [illegible] 486 మార్కులు (81 శాతం) వచ్చిన వారికికూడా ఎం పి సి లో సీటు దొరకలేదు. 486 మార్కుల దగ్గరే ఆగిపోయింది మెరిట్ లిస్టు.

80 శాతం వచ్చినవారికికూడా ఇంటర్‌లో సీటు దొరకడంలేదు; నైట్ కాలేజి రద్దుతో వెయ్యిమంది నోట్లో మన్ను; 3వేల సీట్లకు 15 వేల దరఖాస్తులు; ఎం. పి. సి. లో ఒక్క సీటుకు ఇరవైమంది పోటీ!

600. దాదాపు 6 వేల మంది [illegible] ... వేణుగోపాలస్వామి, వి. వి ఆర్. కాలేజీలలోకూడ [illegible] ... వేణుగోపాలస్వామి కాలేజీలకు [illegible] ... మైపోయింది.

[illegible] ... 60 శాతం లోపు, అంటే [illegible]

-కొరవ 12 వ పేజీలో

నెల్లూరులో బరితెగించిన అవినీతి?

నెల్లూరు ఆర్ టి ఒ కార్యాలయం, [illegible] ... 1600 [illegible] ... 'సీ కై తే కొమ్ములు వచ్చాయా' అన్నట్లు [illegible]

[illegible] ... [illegible] ... పోతున్నారంటే [illegible]

గూడూరు పోలీస్ స్టేషన్ భవనం ఏక్షణంకూలి నెత్తిన పడుతుందో!

అందరికీ రక్షణ కల్పించవలసిన పోలీస్‌స్టేషన్‌కే రక్షణ లేకుండా పోయింది గూడూరులో. [illegible] ... నెత్తిన [illegible]

[illegible] ... సర్కిల్ ఇన్‌స్పెక్టరు [illegible] ... వెళ్లాల్సివస్తే [illegible] ... పెట్టి

జిల్లావార్తలు

అయ్యవార్ల ధర్నా

గూడూరు మున్సిపల్ ఉపాధ్యాయులు ఈనెల 27 న ధర్నా చేస్తారట. 1985 [illegible] ... 1987 [illegible] ... అయ్యవార్ల ధర్నా చేస్తామంటున్నారు.

గూడూరు టీచర్సు ఫెడరేషన్

గూడూరు టీచర్స్ ఫెడరేషన్ (యు. టి. ఎఫ్. కాని) అధ్యక్షులుగా శ్రీ [illegible] ... శ్రీ పి. [illegible] ... ఎన్నుకొన్నారు.

ఆత్మకూరు రోడ్డు బాగుపడింది

[illegible]

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

పహాడీయా రాక

ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలపై ఏఐసిసి పరిశీలకుడు శ్రీ జగన్నాథ పహాడియాను నెల్లూరు జిల్లా పర్యటనకు ఆహ్వానించారట. శ్రీ ఆనం సంజీవరెడ్డి; జిల్లాలో జరుగుతున్న ప్రజా సన్నిహిత యాత్రలను చూడాలనివుందని పహాడియా కుతూహలపడ్డారట. ఆగస్టు 8, 9 తేదీలలో ఆ కార్యక్రమం జరుగవచ్చు.

బ్యాంకు అవిశ్వాసం ఆగస్టు 11 తేది

నెల్లూరు జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గంపై అవిశ్వాస తీర్మానం చర్చకు ఆగస్టు 11 తేది ముహూర్తం నిర్ణయించారు. చంద్రమోహన్ రెడ్డి వర్గీయులు తనపై రానే పెట్టుకున్న తీర్మానం ఇది.

ఆరోజువరకు డైరెక్టర్ల బోర్డులో చంద్రమోహనరెడ్డిదే మెజారిటీ. అనుమానాస్పద మనుకున్న దాదాపు పదిమంది డైరెక్టర్లను రెండు నెలల నుంచి విహార యాత్రలకు త్రిప్పుతున్నారట. కాశ్మీర సౌందర్యాలు, ఢిల్లీ అందచందాలు చూసి, ఇప్పుడు బెంగుళూరులో విడిదిచేసి వున్నారట వారు. 11 తేది వరకు వారిపక్కనే వుండి, అవిశ్వాస తీర్మాన సమావేశానికి కోరం లేకుండా చేసి, గండం గట్టెక్కాలన్నది చంద్రమోహనరెడ్డి తలంపట. సహకార సంఘాల రూల్సు ప్రకారం కోరం లేకున్నా, తీర్మానం వీగిపోయినట్లే లెక్క. ఒక్కసంవత్సరం తిరిగి వదలాల్సిన పని వుండదు. ఇంతమంది డైరెక్టర్లను ఇన్ని రోజులలో, ఇన్నిసిరోజులు ఖుషీచేయడానికి ధర్మరాజు ఏ పాలక్రెక్కాసులు మూటగట్టుకుని తెస్తున్నారోమరి!

అధిష్టానవర్గం మెప్పు లభిస్తుందన్న ఆశతో డైరెక్టర్లలో చీలిక తేవడానికి ఆనం యువసోదరులు పడరానిపాట్లుపడుతున్నారు. తల క్రింద, కాళ్ళు పైనపెట్టి తపస్సు చేసినా వీరుగురినిమించి తపవలలోవేసుకోలేకపోయారు. ఈ వీరుగురితో తెగేది, తెల్లవారేది ఏమీలేదు. చంద్రమోహనరెడ్డి దిగినా చంద్రబాబు ఐక్యసఖులను వదలి తమను పదవీకాంత వరించదని తెలిసి ఇన్నిపాట్లు పడడమెందుకోమరి!

మంచి ఇల్లు

దర్గామిట్ట రాజేశ్వరి గుడి ఎదురుగా మొత్తం 16 అంకణాలుకట్టుబడిగల రెండు పడకగదుల ఇల్లు అమ్మకానికి వున్నది. మూలన నిర్మాణం; అటాచ్డ్ బాత్, కప్‌బోర్డులు, ఫ్యాన్లు వగైరా సకలసౌకర్యాలు కలిగినది. వివరాలకు:

వి.ఆర్. ట్రేడ్ లింక్స్
16/448, అత్తిలోట అగ్రహారం,
నెల్లూరు.
ఫోన్: 6830

తెలుగు న్యాయం!

వినియోగదార్ల ఫిర్యాదులు విచారించి పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిజిల్లాకు ఒక సంఘాన్ని నియమించింది. దానికి ఆయాజిల్లాజడ్జీలు అధ్యక్షులుగా వుంటారు; ఇద్దరు అనధికార సభ్యులుంటారు. నెల్లూరుజిల్లా అనధికారసభ్యులుగా అడ్వొకేట్లు శ్రీ ఎం. వి. నారాయణ (కావలి), కుమారి ఎం. వి. ఎస్. గిరిజా కుమారి (వెంకటగిరి) నియమింపబడినారు. ఇద్దరూ కర్తిలేని తెలుగుదేశీయులు. శ్రీ నారాయణ కావలి అసెంబ్లీ స్థానానికి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయినవారు. శ్రీమతి గిరిజకుమారి రాష్ట్ర తెలుగు మహిళా సభ్యురాలుగా చాలాకాలం వ్యవహరించింది.

జిల్లాజడ్జి వుంటారనుకోండి; ఏమైనా తెలుగుదేశీయులతోకూడిన న్యాయస్థానంలో తెలుగు న్యాయమేగదా జరగబోతుంది?

అన్నారెడ్డిపాళెం గొడవలు

ఒక హరిజన యువకుని పోలీసులెత్తింతో హరిజనులు. గ్రామస్తులమధ్య చిన్నచిన్న కొట్లాటలుజరిగి, చివరకు తీవ్రమైన వుద్రేక వాతావరణం ఏర్పడింది. హరిజనులు మాత్రం ఒకటి. గ్రామంలోని తక్కిన అన్నికులాలవారు ఒకటే అయి సమరశంఖారావం పూరించుకున్నంత పనైంది. కాని కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, కొత్తగావచ్చిన ఉబ్బి ఎస్. ఐ. ఇరువర్గాలతో చర్చలుజరిపి ఘర్షణను నివారించారట. ప్రస్తుతం గ్రామం ప్రశాంతంగా వుంది.

ఈ విషయంలో సి. పి. ఎం. నాయకుడు, అల్లూరు శాసనసభ్యుడు శ్రీ జక్కా వెంకయ్య పత్రికా ప్రకటన గ్రామస్తులకు తీవ్రమైన మనస్తాపాన్ని కల్గించినట్లుంది. వెంకయ్యగారివంటిబాధ్యతగలవారు వుండు మీద కారంచల్లడంకాకుండా, మాన్పడానికి ప్రయత్నించడం బాగుంటుంది. లేకుంటే పల్లెటూళ్ళు భగ్గుమని మండిపోతాయి. ఆ పుణ్యం కట్టుకోవద్దని మనవి.

పద్దీ మాఫీ కోర్కె

గత సంవత్సరం మాదిరే ఈ ఏడాది కూడా సహకార సంస్థలద్వారా రైతులు తీసుకున్న అప్పులపై వడ్డీ మాఫీ చేయాలని సెంట్రల్ బ్యాంకు తెలుగుదేశం డైరెక్టర్లు వీరుగురూ విజ్ఞప్తిచేశారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల రైతులకిచ్చిన ఈ సౌకర్యం మనకూ వర్తింపచేయాలని పేరికో వ్యాపత్రికా ప్రకటనతో సరిపెట్టుకోకుండా వివేకానందరెడ్డి, యల్లసిరి శ్రీనివాసులురెడ్డి 'అన్న' గారిని స్వయంగా అడిగిరావచ్చుకదా!

ఆర్. ఎల్. రెడ్డి జయంతి

స్వర్గీయ ఆర్. ఎల్. రెడ్డి 76 వ జయంతిసభ 18 తేది సాయంత్రం టౌన్‌హాల్‌లో జరిగింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామిని సత్కరించారు. సభాధ్యక్షుడు డాక్టర్ బెజవాడగోపాలరెడ్డి ఎన్టీ రామారావు ఊతపదమైన 'ఫెడరేషన్' విషయమై రాజ్యాంగ ధర్మ సందేహం లేవనెత్తారు. కుప్పుస్వామి గారు దానిపై వివరణాత్మక ప్రసంగం చేశారు. మన రాజ్యాంగంలో ఫెడరల్ విధాన ప్రస్తావనలేదని, యూనిటరీ ప్రాతిపదికపైనే ఏర్పడిందని; అయితే నిధుల కేటాయింపులోమాత్రం కేంద్రప్రభుత్వం రాష్ట్రాలపట్ల వివక్షత చూపుతున్నదని అన్నారు న్యాయమూర్తిగారు.

సభను శ్రీ జె. వి. రెడ్డి స్వాగతించారు; శ్రీ వేణుగోపాల వీరరాఘవరెడ్డి కుప్పుస్వామిగారిని; శ్రీమతి కుప్పుస్వామి, గాయని జానకినిసత్కరించారు; శ్రీ అగస్త్య రెడ్డి వెంకురెడ్డి సన్మానపత్రం చదివారు; శ్రీ గోనుగొండ వెంకటసుబ్బయ్య వందనాలాచరించారు. డి. కె. బాలాజీ దర్శకురు శ్రీమతి జానకి కచ్చేరిగా ప్రదర్శించేసింది.

టవున్ బస్సులది ప్రమాదకరంగా వుంది!

టవునులో టవున్ బస్సుల దుందుడుకు నడక ప్రమాదకరమైనదిగాను చేదుకున్నది. పోటాపోటీగా ఒకదాన్నొకటి తరుముకోవడంలో మదపుటేనుగులవలె పరుగెత్తున్నాయి. పాదచారులకేకాదు, ఆటోరిక్షా స్కూటర్‌వంటి వాహనాలలో రోడ్డుమీద పోయేవారికి ఏ క్షణంలో ఏమోనని గుండె దడదడలాడుతున్నది.

16 నెది తొమ్మిదవ నంబర్ టవున్ బస్ అనుకుంటాము. పొగతోటవద్ద ట్రంకు రోడ్డుమీద ఒక ట్రాక్టర్‌ను గుద్దింది. అదృష్టవశాత్తు ఎవ్వరికీ దెబ్బలులేవు.

ఈ బస్సు ప్రమాదాలకు ప్రసిద్ధి. ఇది ఇప్పటికి ఎందరి ప్రాణాలుతీసిందో,

—కొరవ 7 వ పేజీలో



స్నేహ సౌజన్యమూర్తి
రేబాల వంశ కీర్తి
మిత్రబృందానికి నిత్యస్ఫూర్తి

మా విజయకుమార్ రెడ్డి

స్వర్గస్తులై 23-7-88 తేదికి
సంవత్సరం నిండింది. వారి

ప్రథమ వర్ధంతి

సందర్భంలో మా ప్రగాఢ
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భార్య : ఇందిరమ్మ
పిల్లలు : భారతి, జయప్రద, శోభ
కుటుంబ సభ్యులు.

కాంగ్రెస్ (మొదటి పేజీ తరువాయి)

తియా మొన్నటి ఆగమనం నాటికి అనుకూలి వారలు తెగుడేదాకు చేయుచున్నారు. వెంగళరావుకు కాంగ్రెసువాదులలో ఎంత వ్యతిరేకత వుందో ప్రధాని రాజీవ్‌గాంధీకి మొహమాటం లేకుండా చెప్పాలనే పట్టుదలతో వహి తియా సమయంలో అదుపుతప్పి అంత అనక్తంగా ప్రవర్తించారు.

ఈ సమస్య ఇంతదాకా రావడానికి, ఈవిధంగా అల్లరిపాలుగా పరిణమించడానికి ప్రధాని రాజీవ్‌గాంధీ నామమాత్రమైనదే కారణం. పార్టీ విష యాల్లో ఆయన దురుగ్గా వ్యవహరించలేకున్నారు; వివిధరాష్ట్రాలలో కాంగ్రెస్ పరిస్థితి, నాయకుల శక్తిసామర్థ్యాల విషయంలో ఆయనకు సరైన అవగాహన వున్నట్లులేదు. ఒకసారి ఒక నిర్ణయానికి వచ్చినతర్వాత, ఎట్టి పరిస్థితుల్లోనైనా దానిని అమలుజరపాలనే పట్టుదల వున్నట్లులేదు. ఆయన అనిర్ణయధోరణి, ఊగిసలాటవైఖరి మనరాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలు పరిశీలిస్తేనే తెలుస్తుంది.

వెంగళరావుగారు రాష్ట్ర కాంగ్రెస్‌లో అన్నివర్గాల వారిని, కలుపుకు రాలేకపోతున్నారని, ఆయనలో అపార రాగద్వేషాల స్వభావం అల్లనేవుందని, కేంద్రంలో మంత్రి అయినతర్వాత ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు చూడడానికి ఆయనకు వ్యవధి దొరకడంలేదని ఏనాడో తేలిపోయింది. పరిస్థితులు ఎనుగుణంగా మారేంతవరకు కాబట్టి ఆయన అధ్యక్షుడైనతర్వాత అంతకుముందు ఏకంగావున్న కల్లాలలో కూడా పార్టీ వరుసవర్గాలుగా చీలిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తానుచేసింది పొరపాటని గ్రహింపుకు వచ్చినతర్వాత కూడా వెంగళరావుగారు పరిస్థితులు చక్కదిద్దడానికి ప్రయత్నించలేదు. అదిగాక నింద అధిష్టానవర్గంపైకి, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం మార్పువుండదనేదికాకుండా ఒకరికి రెండుపదవులు వుండకూడదనే నిర్ణయం చేసింది. అధిష్టానవర్గం నిర్ణయస్ఫూర్తినిగ్రహించిన వెంగళరావు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి వెంటనే రాజీనామా చేసిపారేశారు.

కాని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయన రాజీనామాను ఆమోదించి మరొకరిని అధ్యక్షుడుగా నియమించలేదు; వెంగళరావుగారే కొనసాగుతారని నిర్ద్వంద్వంగా ప్రకటించనూలేదు. అందుకు రాజీవ్‌గాంధీ వైఖరి వెంగళరావుగారి అధ్యక్షతలో మార్పువుండదు అనే అభిప్రాయాన్ని కల్పించింది. అందువల్లనే ఆయన మొండి వైఖరిని పట్టువదలక ప్రకటించారు; రామారావును గద్దెదించేవరకు అదే నా ఆశయమని గట్టిగా చెప్పుకొన్నారు. దాని ఒకరితర్వాత ఒకరుగా ఢిల్లీనుండి పరిశీలకులు రావడం, అసమ్మతివర్గంలో ఆందోళన పెరగడం, అభ్యర్థులు నాదలచుకున్నవారి ప్రయత్నాలు ముమ్మరం కావడం జరుగుతున్నది. పరిశీలకులరాక, కాంగ్రెసువాదులలో సంతనాలు మున్నగు కార్యకలాపాలకు ఆస్కారం కల్పించింది. అధిష్టానవర్గం వెంగళరావును అవమానంపాలుచేస్తున్నది; దావకుండా బతకకుండా హింసపెడుతున్నది. ఈ అనిర్ణయ వైఖరి, ప్రధాని అనిశ్చిత వాతావరణం రాష్ట్రంలో ఇప్పుడిప్పుడు బలంపుంజుకుంటున్న కాంగ్రెస్‌ను కృంగదీస్తున్నదని చెప్పకతప్పదు.

పరిశీలకుల ప్రహసనాన్ని ఇప్పటికైనా కట్టిపెట్టి, తక్షణం కొత్త అధ్యక్షుణ్ణి నియమించాలని కాంగ్రెసువాదులు కోరుకుంటున్నారు. కొత్త అధ్యక్షుడనేసరికి, హరిజనులు, వెనుకబడిన కులాల పేర్లుచెప్పి అభ్యర్థులుగా చాలామంది ముందుకు వస్తున్నారు. విజయభాస్కరరెడ్డి ప్రభృతులు ఒక ముఠాకట్టి తమ అభీష్టాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నారు. రాజీవ్‌గాంధీ కులాలు వర్గాలను పరిగణనకు తీసుకోకుండా, ఎవరైతే చురుగ్గా ఓరవతో వ్యవహరించగలరో, ఎవరైతే శ్రమపడి రాష్ట్రమంతా పర్యటించి కాంగ్రెస్‌వాదులను సంఘటితపరచి ముందుకు నడిపించగలరో అటువంటి సమర్థుడైనవ్యక్తిని అధ్యక్షుడుగా తక్షణం నియమించాలని అందరి కోర్కె. అంతేకాదు; కాంగ్రెస్ వాదులలో క్రమశిక్షణను పునఃప్రతిష్ఠించుటకు కొత్త అధ్యక్షుడికి ప్రధాని రాజీవ్‌గాంధీ అన్నివిధాల అండగా వుండాలనికూడా వారి కోర్కె. పార్టీని గట్టుకు చేర్చగలవ్యక్తి ఎవరనేది తప్ప, అధ్యక్ష నియామకంలో ఇతర ఏ అభిప్రాయానికి చోటిచ్చినా తెలుగుదేశం ప్రభుత్వానికి మరొక టరమ్ లీజు ఇవ్వడమేనని కాంగ్రెస్ వాదులు భావిస్తున్నారు. ★

నెల్లూరుముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

ఎందరిని వికలాంగులను చేసిందో లెక్కలేదంటారు. ఒక మనిషిని చంపితే ఉరిశిక్ష విధిస్తారు. ఇన్ని ప్రాణాలను బలిగొంటూ ఇన్ని ప్రమాదాలకు కారణమవుతున్న ఇటువంటి బస్సులకు మరణశిక్ష, కనీసం జీవితఖైదు, విధించే అవకాశంలేదా? అటువంటి అవసరంలేదా?

టపుా బస్సుల విషయంలో పోలీస్ సహించరాని నిర్లక్ష్యవైఖరి నవలంబిస్తున్నది. ఎస్. పి. గారు వీటి ముక్కుకు త్రాడువేసి అదుపుపెట్టే ప్రయత్నం చేయాలి!

సి పి ఐ క్లెయిం

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ ఎన్నికల్లో డైరక్టరుగా గెల్చిన గంపా వెంకయ్య నాయుడు సుబ్బారెడ్డి ప్యానల్‌లోనే వున్నప్పటికీ కాంగ్రెసీయుడు కాదని, సి పి ఐ సభ్యుడని శ్రీ గునుపాటి రామచంద్రయ్య 'క్లెయిం' చేస్తున్నారు.

హస్తకళల ప్రదర్శన

ఆంధ్రప్రదేశ్ భారత హస్తకళలు, చేనేత అభివృద్ధి సంస్థ 21 వ తేది నుంచి నెల్లూరు టి. వి. ఎస్. కల్యాణమండపంలో ఒక వస్తు ప్రదర్శన నిర్వహిస్తున్నది. అయితే ప్రదర్శనలో అస్సాం టీ పొట్లాలు తప్ప, ఆంధ్రప్రదేశ్ భారత చేతిపనులను ప్రతిబింబించే వస్తువులేవీలేవు.

మరణాలు

నెల్లూరు పంచాయతీరాజ్ సూపరింటెం డెంట్ ఇంజనీర్ శ్రీ ఎం. మల్లయ్య 15తేది మధ్యాహ్నం హఠాత్తుగా మరణించారు. రెండు గంటలవరకు ఆఫీసులో మామూలుగా వున్నారట; భోజనానికి ఇంటికి వెళ్ళి, బాత్‌రూమ్‌లోకి పోయారట. తీవ్రమైన గుండెపోటువచ్చి క్షణాలలో అక్కడే కుప్పకూలిపోయారట. ఆయన వయస్సు 48 సంవత్సరాలు. వరంగల్ వాస్తవ్యులు. రెండు నెలల క్రితమే నెల్లూరుకు బదిలీ అయి వచ్చారు.

* * *

నెల్లూరు న్యాయవాది శ్రీ సి.వి. సుబ్బరామయ్య (60) ఆర్థిరైటిస్ వ్యాధితో 21 తేది మద్రాసులో అకాల మరణానికి గురి యయ్యారు. ఆయనకు భార్య, ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. కుమారులలో ఒకరు ఎం.టెక్;పి.హెచ్‌డి. అట; బెనారస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు; ఇంకొకరు డాక్టరుగా కేరళలో వున్నారట.

సుబ్బరామయ్య సి. పి. ఐ. మాజీ సభ్యుడు, ముక్కుసూటి మనిషి, నిజాయితీ పరుడు.

ఆయన కుటుంబానికి మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	3000.00
ఐ. ఆర్. 20		2000.00
2608		1800.00

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు ,,	16 . 6 అ.
నెల్లూరు చెరువు	12 . 8 అ.
సోమశిల రిజర్వాయరు 16 తేది	2.86 టి. ఎం. సి.

సోమశిల రిజర్వాయరుకు కొత్తగా నీరు ఏమీ రావడంలేదు.

శివారెడ్డి పద్యాలు

రాకెట్లు

మునిగిపోయె కొంప మున్నూ దుకోట్లైన
మన్ను తిన్నదన్న మున్నెన్ని కోట్లు
అడిగినంతిచ్చు అరోజుకారోజె
పైపైన్నెన్ని గాంధీ పంపులారు!

అమెరికాకు గుండె పగలచిత్తిపోయింది
పైకిలేసినట్లు పాకిస్తాను
దిమ్మతిరిగి దేశదేశాలు రాకెట్లు
వార్తవిని యిండియా వాసిగాంచి!

టీవి

కొంత కైము క్రికెటు కొంత కైము వృత్త
కొంత కైము హిందీ, కొసలో యేరా
వొక్కటన్న తెలుగు వుండేమి లేదేమి
అప్పుడాట్ల టీవి ఆంధ్రప్రజకు!

అందచందమున్న ఆడోళ్ళ జనిపిడు
మనిషిముఖం, వెనుక ముందు నడక
నాటకంలేనికంటి వద్దిత్తి నైతికాక
వున్నపక్కకాస్త పూడినా!

పోలీసు

మాటిమాటికొచ్చి లూటిజేస్తూవుంటె
కొల్లగొట్టుతుంది కొంపగోడి
పోలీసోడు చూస్తు పోసాగినావంటి
పిలావుంది రాష్ట్రమంతా వుంది!

దొంగలైన లేక దొరలైన మనవారి
ఎక్కడోరాకాదు యిక్కడోరి
వున్నవాళ్ళకేమి తిన్నంత తిన్నారి
తిన్న పుటుకులాలు పూడుకోర!

ముందుగానె యిల్లు ముట్టడియ్యకమ్ముంది
ఇనప పెట్టె బీగాలిచ్చెయండి,
ఆస్తిపాస్తిలోటె అర్పించుకోవచ్చు
మొదులుటోత కొంప మునిగిపోద్ది!

జవాబు

పాటలల్లురావు, పద్యాలు వ్రాస్తావు
పూర్ణినాళ్ళపేడు, వొట్టి స్వర
మంచినీళ్ళు, మట్టుమర్యాద అదిజాలు
అడ్డకట్టుపంచె అడెపదేలు!

నాటుపురముకవికి సూదేల బూదేల
బంగళాలు భోగభాగ్యమేల
తనువుపీడినాక తగలెయ్న మసిజెయ్న
రెండుగుళ్ళకట్టె దండిదండి!

పెండ్లిండ్లు

ఒంగోలు వివాహం

నెల్లూరు సాహితీ లోకానికికూడా సుపరిచితులైన కమ్మని కవి, స్నేహశీలి, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు గారాభిమానాన్ని పొందగలిగిన శ్రీ అద్భుష్టశ్రీ, 1989 ఎన్నికల ప్రచారానికి కాటోలు, ఎన్టీఆర్ 'విశ్వామిత్రుడి'కి తగిన మాటలు పాటలు సమకూర్చడంలో నిమగ్నులైవున్న టీరాం జూనియర్ కాలేజి తెలుగు అధ్యాపకుడు శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు అబ్బాయి చిరంజీవి; ఆయన పసుపురాలు, శ్రీ కె. వెంకయ్య అమ్మాయి పద్మజ వివాహం 7 తేది ఒంగోలులో నందమూరి తారక రామారావుగారి కళాపీఠ కోహితత్వంలో బ్రహ్మాండంగా జరిగింది.

నాగభైరవ నెల్లూరులోవుండగా ఆయన సహాయక స్వభావానికి ముగ్ధులైన ఆర్.ఎల్. రెడ్డిగారినిగూర్చి ఒక పుస్తకం వ్రాశారు. లక్ష్మీనరసారెడ్డిగారినిగూర్చి ఇంకెవరూ అమాత్రం వ్రాసినట్టులేదు. రెడ్డిగారి జన్మదిన సందర్భంలో ఆయన పేదపీడుగా సన్మానం అందుకోడానికి కోటేశ్వరరావు అర్హుడు. ఆర్. ఎల్. రెడ్డి ట్రస్ట్ వారు వచ్చేసంవత్సరానికైనా నాగభైరవ పేరు గుర్తించుకోవడం బాగుంటుంది. సందర్భం వచ్చిందికాబట్టి ఈ సూచన.

నవయుగం పెండ్లి

'నవయుగం' పత్రిక సంపాదకుడు, తాను తనవ్యాపకం, తన వ్యాపారంతప్ప ఎటువంటి వివాదాలలో తలదూర్చని నవయువకుడు శ్రీ జి. ఆర్. కృష్ణమూర్తి తనయ శైలజ; ఆనంద జ్యోయలరీ స్వంతదారు శ్రీ పే. టీ. జి. వెంకటేశ్వర్లు తనయుడు సుబ్బారావు వరిణయం 7 తేది రంగనాయకులపేట-శ్రీ రాఘవ కళ్యాణ మండపంలో జరిగింది.

రసరమహల్ కల్యాణం

తమ్మలంలపూడివాసి, సైదాపురం మండలం అధ్యక్షుడు శ్రీ పి. సి. నరసింహప్రసాద్ కుమారుడు సురేష్; నెల్లూరు కనకమహలియుడు, ఎహూరాజకీయాలకు గుర్తైనెన్నో కొత్తశీవితాన్ని ప్రారంభించిన శ్రీ ఎజి. పురంధరప్రసాద్ కుమార్తె కాంతి కళ్యాణం 7 తేది నెల్లూరు టి.టి.డి. కళ్యాణమండపంలో జరిగింది.

పాటూరువారి పెండ్లి

ఇందుకూరుపేట పెద్దరైతు కుటుంబీకుడు, హైదరాబాదు న్యాయవాది శ్రీ పాటూరు వెంకటేశయ్య పుత్రిక దేవసేన; హైదరాబాదు, శ్రీ మల్లవరపు రామసుందరం పుత్రుడు రామమోహన్ వివాహం 7 తేది శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో జరిగింది.

పెళ్ళిపత్రిక చూస్తే ఇందుకూరుపేట పాటూరువారు పాతసాంప్రదాయాలను పిసరంతకూడా వదలిపెట్టలేదన్పిస్తుంది. 'అనుకన్యను' 'అనువరునకు'. ఈ వక్యాలు ఈరోజుల్లో ఎవరు వుపయోగిస్తున్నారండీ?

కావలి జవహర్ భారతి

కావలి జవహర్ భారతి లెక్చరర్ శ్రీ ఎస్. నరసింహరావు కుమారుడు రవి; గుంటూరు. శ్రీ చేట్రోలు వెంకటేశయ్య కుమార్తె వెంకటరాధిక వివాహం 6 తేది గుంటూరు ఏకాదండయ్య హాలులో జరిగింది.

ఈ సందర్భంలో శ్రీ నరసింహరావు కావలిలో తన ఇంట 8 తేది విందుచేశాడు.

నెల్లూరు—'కీశమేని'

పొన్నెంపి తాలూకా కీశమేనిలో స్థిరపడిన నెల్లూరీయుడు శ్రీ కలికి రాఘవరెడ్డికుమార్తె, అంటే శ్రీ పెడమారెడ్డి వెంకటరెడ్డి దౌహిత్రి సురేఖ; పేరూరు, శ్రీ దేవశ్య వెంకట కృష్ణారెడ్డి కుమారుడు, అంతే తీసేసిన గ్రామాధికార్లను పునః ప్రతిష్ఠించడంలో తన పూర్తికాలాన్ని వినియోగిస్తున్న శ్రీ దేవశ్య దశరథరామరెడ్డి తమ్ముని కుమారుడు ప్రసాద్ వివాహం 6 తేది నెల్లూరు టి. టి. డి. లో జరిగింది.

హాలిన్ పెండ్లి

హాలిన్ కమ్యూనికేషన్స్ డిప్యూటీ సూపరింటెండెంటుగా విజయవాడలోవున్న నెల్లూరీయుడు శ్రీ పంచెటి భాస్కరరావు కుమార్తె దుర్గాభవాని డి. పిహెచ్., ఆయన వేసెల్లురు, కావటూరు. శ్రీ పెమ్మల్లి శంకరయ్యనాయుడు కుమారుడు బాల మురళీకృష్ణ బి. కాం. వివాహం 6 తేది నెల్లూరు మూలపేట హాలిన్ కమ్యూనిటీ హాలులో జరిగింది.

పడమటిపాళెం పెండ్లి

పడమటిపాళెం - శ్రీ దేవరపల్లి రమాదర్ రెడ్డి సోదరి శ్రీయుత; బాగాంటూరువు శ్రీ పటిగరెడ్డి గోపాలరెడ్డి కుమారుడు శ్రీ శ్యామప్రసాదరెడ్డి పెండ్లి 6 తేది వధువు ఇంట జరిగింది.

ముస్లిం వివాహం

గూడూరు శ్రీ ఎస్. టి. గౌస్ కుమారుడు, పారిశ్రామిక డెవలప్‌మెంటు కార్పొరేషన్‌లో సూళ్ళూరుపేటలో పనిచేస్తున్న జమీర్ బాషా; నెల్లూరు-జనాబ్ ఎం. ఎ. ఖుద్దూస్‌సాహెబ్ కుమార్తె సైరాబేగం వివాహం 4 తేది నెల్లూరులో అపోలో టీకీ యజమాని శ్రీ మహమ్మద్ బషీరుద్దీన అహమ్మద్ గృహంలో జరిగింది.

సాయిబాబామందిరం పెండ్లి

దామరమడుగు. శ్రీ కృష్ణారెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మధుసూదనరెడ్డి; పీపాడు, స్వర్గీయ తిపరాల మునిసుబ్బారెడ్డి కుమార్తె. శ్రీ మోదెం వెంకటరమణారెడ్డి దౌహిత్రి భువనేశ్వరి వివాహం 8 తేది నెల్లూరు సాయిబాబా మందిరంలో జరిగింది.

సాయిబాబామందిరంలో పెండ్లి జరగడం మాకుతెలిసి ఇదే మొదటిది.

హరనాథపురం పెండ్లి

నెల్లూరు హరనాథపురం వాసి; సమితి మేనేజరుగా కాటోలు రిటైరై విశ్రాంతి జీవితాన్ని గడుపుతున్న విశ్రాంత్యుద్యోగి శ్రీ తిరువాయిపాటి వరసయ్య కుమారుడు కృష్ణమోహన్ ఎం. ఎస్‌సి.; విజయవాడ డాక్టర్ వల్లగట్ల సత్యనారాయణ కుమార్తె పద్మావతి బి. ఎ. వివాహం 2 తేది తిరుపతి రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగింది.

సాంఘిక సంక్షేమం పెండ్లి

సాంఘిక సంక్షేమ శాఖలో కోవూరులో పనిచేస్తున్న కావలియుడు శ్రీ బట్టేపాటి రామపులునాయుడు కుమారుడు శ్రీధర్; వెంకటగిరి. శ్రీ రాం పోలయ్యనాయుడు కుమార్తె భారతి పెండ్లి 2 తేది నెల్లూరు శ్రీ రాఘవ కళ్యాణమండపంలో జరిగింది.

★

సింహపురి

(4వ పేజీ తరువాయి)

కొంతకాలంగా వీడియోలద్వారా సినిమా పాటలు, వ్యాపార ప్రకటనలు వేయడం ప్రారంభించారు. అంటే కేవలం వ్యాపార ప్రకటనలే అయితే ఎవరిదృష్టినీ ఆకర్షించవు కాబట్టి; వాటితో మధ్యమధ్య సినిమా పాటలు జోడించి వేస్తున్నారు. ఇది కేవలం గుడ్డలంగళ్ళు, ఇతర వ్యాపార సంస్థల పబ్లిసిటీకోసం చేస్తున్నదని వేరే చెప్పక్కర్లేదు. కానీ బస్టాండులో వీడియోలు వెయ్యటం ప్రజలకు ఏమాత్రం సౌకర్యంగా లేదు సరికదా; లేనిపోని సమస్యలు సృష్టిస్తుంది. ఒకటి ప్రయాణీకులు వీడియో చూసే ధ్యాసలో మునిగిపోయి వుంటే దొంగలు సూట్‌కేసులు, చేతిసంచులు తదితరాలు కాజేసి చల్లగా జారుకుంటున్నారు. సినిమాపాటను తనివితీరా ఆస్వాదించి, తిరిగిచూసేటప్పటికి బాగేజి మాయం. ఇక రెండోసమస్య ఎక్కవలసిన బస్సులు తప్పిపోవడం. ఎక్కువసేపు 'హాల్ట్' లేని బస్సులు ఆగీ ఆగకుండానే వెళ్ళిపోతుంటాయి. ప్రయాణీకులు పాటల మైకంలోనుంచి తేరుకుని తీరిగ్గా చూసుకునేలోగా ఎక్కవలసిన బస్సు అమడదూరం వెళ్ళిపోయి వుంటుంది.

వీటన్నిటికంటే పెద్దబెడద మరొకటుంది. పనీపాటాలేని అల్లరచిల్లర మూకంతా సినిమాపాటలు చూడ్డంకోసం బస్టాండులో చేరుతున్నారు. పైగా ప్రయాణీకులు కూర్చోడానికి వేసిన కుర్చీలు, బెంచీలు ఆక్రమించి అసౌకర్యం కలిగిస్తున్నారు. ప్రయాణీకులకు కూర్చోడానికి చోటుండదు. అంతేగాక అడపాదడపా పేచీకిదాచికనవి తీసుకొని తిరుగుతున్నారు. ఇన్ని అసౌకర్యాలవల్ల బస్టాండులో వీడియో ప్రదర్శన ఆపివేయడం మంచిదని ప్రజాభిప్రాయం. వ్యాపార ప్రకటనలకోసమైతే పోస్టర్లు, హోర్డింగులు వేసుకోవచ్చు. దీనికోసం బస్టాండుల్ని అపభ్రంశం చెయ్యడం ఉచితంకాదు.

ఇంతకంటే ఈ వీడియోలద్వారా పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టం. అంటే బస్సుల రాకపోకలు, ఆలస్యాల వివరాలు చెప్పే ఏర్పాటు చేసివుంటే సమంజసంగా, సార్థకంగా వుండేది.

కామాక్షి ఎడ్యుకేషనల్ ట్రస్టు స్కాలర్‌షిప్‌లు

తంతిరపాళ్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సహకారంతో ఏర్పాటైన శ్రీ కామాక్షి ఎడ్యుకేషనల్ ట్రస్టువారు పి అండ్ టి, ఇ. డి. ఉద్యోగుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇస్తారట. పదోతరగతిలో మంచిమార్కులు పొందిన ముగ్గురువిద్యార్థులకు 316, 216, 116 రూపాయలిస్తారట. ఆగస్టు పదోతేదీలోగా దరఖాస్తులను ఎల్. ఎస్. మల్లికార్జునరావు, కేరాఫ్ పి అండ్ టి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ, నెల్లూరు చిరునామాకు పంపుకోవచ్చును.

పంచాంగం

25 సోమవారం తొలి ఏకాదశి పర్వదినం బక్రీద్

జులై నెల తిథులు

23 శని	నవమి	వ. 8.48 గం. వ.	
24 ఆది	దశమి	వ. 3.58 గం. వ.	
25 సోమ	ఏకాదశి	వ. 2.29 గం. వ.	
26 మంగళ	ద్వాదశి	వ. 2.33 గం. వ.	
27 బుధ	త్రయోదశి	వ. 2.16 గం. వ.	
28 గురు	చతుర్దశి	వ. 11.33 గం. వ.	
29 శుక్ర	పూర్ణిమ	వ. 9.30 గం. వ.	

—స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం. ఎ.



'జానకిరాముడు' అక్కినేని నాగార్జున

పెద్దహీరోల కొడుకులంతా జీరోలైపోతున్నారేమిటి?

(మద్రాసు సినిమా వార్తలు)

రాజకీయ నాయకులు తమ వారసులను తయారుచేసుకుంటారు. అదేవిధంగా నేడు సినిమానాయకులుకూడా తమ వారసులను తయారుచేస్తున్నారు. తెలుగు సినిమా రంగంలో విపరీతమైన పరిస్థితితో అనాటి ప్రముఖనటుడు, నేటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు కొడుకు బాలకృష్ణను తన సినీవారసునిగా ప్రవేశపెట్టాడు. చిత్రసీమలో తనస్థానాన్ని తనకొడుకుద్వారే భర్తీచేయగలడనే ఆశపడ్డారు. అతన్ని ఒక నటుడిగా నిలబెట్టేందుకు చేయాల్సినవన్నీ చేశాడు, చేస్తూనేవున్నాడు. ఎన్టీఆర్ కొడుకైనందుకే బాలకృష్ణను మొదట తెలుగు ప్రేక్షకులు బాగానే ఆదరించారు. నిర్మాతలుకూడా బాగానే సంపాదించారు. ఈ మోజెంతోకాలం నిలవలేదు. బాలకృష్ణలోని నటుడు ఎదగలేదు సరిగదా నటనలోకూడ మార్పురాలేదు. ప్రేక్షకులకు బాలకృష్ణ చిత్రాలంటే ముఖం మొత్తిందేమో త్రిప్పికొడుతున్నారు. టీవీ లో ఎన్టీఆర్ తెగ మధనపడిపోయాడు. కొడుకుకోసమే ప్లాట్ సిస్టమ్‌కూడ ప్రవేశపెట్టాడు. ఫలితం కన్పించలేదు. ఇటీవలికాలంలో బాలకృష్ణ నటించిన సినిమాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. పైగా యువ హీరోలతో పోటీ పెరిగింది. బాలకృష్ణ పరిస్థితిని గమనించి ఎన్టీఆర్ స్వయంగా దిగ్దర్శకుడి స్క్రిప్టు కూడా చూసి కొన్ని మార్పులనుకూడ సూచించేవాడట. అయినా ఇటీవల తెలుగుదేశంపార్టీ నిర్మించిన చిత్రం ఫ్లాప్ అయింది. రామారావు ఈచిత్రం ఎందుకు ఫ్లాప్ అయిందో విచారించమని పోలీసు శాఖను ఆదేశించాడని దినపత్రికల్లో వార్తగావచ్చింది. గతనెలలోనే విడుదలైన మరో తెలుగుదేశం నాయకుడు రూపొందించిన చిత్రంకూడా తల్లక్రిందులైంది. ఈచిత్రం విడుదలరోజునే రాష్ట్ర ప్రభుత్వం థియేటర్లలో రేట్లుపెంచడం గమనార్హం. ఈ చిత్రాన్నే తిరుపతిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐదు ఆటలను ప్రదర్శిస్తున్నారట. ఈవిధంగా తన వారసునికోసం ఎన్టీఆర్ విచ్చలవిడిగా అధికారదుర్వినియోగంచేస్తున్నాడు. పైగా రాజకీయంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో నాకొడుకు సినిమా చూశారా? ఎలావుంది అని కళ్లెగరేస్తూ ప్రశ్నిస్తున్నాడుకూడా.

బాలకృష్ణ చిత్రాలు బాక్సాఫీసు దగ్గర బోల్తా కొడ్తున్నాయి, రమేష్‌పై ఆశలకు కృష్ణ నీళ్లొదిలేశాడు; వెంకటేష్ చిత్రాలు వెనక్కు పోతున్నాయి; తులసీరాం ఏమైనాడో ఎవరూఎరుగరు; నాగార్జున ఒక్కడే తండ్రికితగ్గ తనయుడైనాడు!

తెలుగు సినిమా రంగంలో మరో అగ్రనటుడైన పద్మభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు మొదటనుండి తన పిల్లలనెవర్నీ సినిమాలలో దించనని చెప్తుండేవాడు. కాని ఆయన ఏమనుకున్నాడో ఏమోగాని హఠాత్తుగా తన రెండవకొడుకు నాగార్జునను 'విక్రమ్' సినిమాద్వారా అఖిలాంధ్ర ప్రేక్షకులకు పరిచయం చేసిపారేసాడు. నాగార్జున మొదటిసినిమా ఒక సంచలనాన్నే సృష్టించింది. తర్వాత రెండు ఫ్లాపు సినిమాలు వరుసగా దెబ్బతిన్నాయి. తర్వాత దాసరి 'మజ్ను' నాగార్జునని నటుడిగా నిలబెట్టింది. ఆయన తన తండ్రితో కలిసి నటించిన 'కలెక్టరుగారబ్బాయి' ప్రజాదరణ పొందింది. 'కిరాయి దాదా' నాగార్జున కెంతో పేరుతెచ్చింది. మొన్నటి 'ఆఖరి పోరాటం' వసూళ్ళలో పోరాటం సల్పి నాగార్జున స్థాయిని ఎంతో పెంచేసింది. నేటి 'మురళీ కృష్ణుడు'లో

—తరువాయి 11 వ పేజీలో

తెలుగు సినిమా పంకిలంలో పల్లవించిన... స్వర్ణకమలం

చిత్రసమీక్ష
గిద్దలూరు గోపాలరావు

కళాతపస్వి విశ్వనాథ్ హృదయ కళా జలరాశిలో వికసించి, పరిమళించిన కుసుమం... "స్వర్ణకమలం"

సంగీత, నృత్యకళలను మూలనిధిగా బంధించి, అణగారుతున్న కళాభిరుచికి చైతన్యం సృష్టిస్తున్న కళాధుని విశ్వనాథ్ తాపత్రయం "స్వర్ణకమలం".

విదేశీయులు ఎంతగానో ఆకర్షితులై ఆరాధిస్తున్న మన భారతీయ సంస్కృతిపై మనంచూపే నిరాదరణ, నిర్లక్ష్యంపై విశ్వనాథ్ విశ్వరూపం చూపెట్టిన పోరాటం "స్వర్ణకమలం".

మంచిచిత్రం అనేదానికి కళాత్మక అర్థం "స్వర్ణకమలం".

వైభవోపేతమైన మనసంప్రదాయాన్ని లలిత కళలను మనం విస్మరిస్తున్నాం. దానికి కారణం ఆ కళలు ఆర్థికంగా కళాకారులను ఆదుకోలేకపోవటమే.

సంప్రదాయసిద్ధంగా సంగీత నృత్య కళలను నమ్ముకొని దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న ఒక నాట్యాచార్యుని కూతురు, ప్రస్తుత జీవితవిధానంలో ఈ కళలు తిండి పెట్టలేవని వేరేజీవనమార్గం అనుసరించాలనుకుంటుంది. ఈ విషయాన్ని తీసుకొని దానిచుట్టూ పటిష్టమైన సన్నివేశాలను సృష్టి ఆకర్షణీయంగా కథను తయారుచేశాడు విశ్వనాథ్. భాను ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై సి. హెచ్. వి. అప్పారావు ఈ చిత్రాన్ని నిర్మించారు.

కథ చిన్నదే, విషయం చాలాపెద్దది. చాలాదూరం, చాలామంది చిత్తశుద్ధితో కార్యదీక్షతో ఆలోచించవలసింది. సమిష్టి కృషితో ఉజ్వలమైన రాజమార్గం ఏర్పరచవలసింది.

శర్మ, గొప్పనాట్యాచార్యుడు. ఆర్థికంగా చప్పబడ్డవాడు, పెద్దకూతురు సావిత్రిని (సుమలత) సంగీతంలోను, చిన్నకూతురు మీనాక్షిని (భానుప్రియ) నాట్యంలోను తీర్చిదిద్దాలనుకుంటాడు. కళను నమ్ముకున్న తమ కుటుంబం ఒడిదొడుకులతో కాలంవెళ్లబుచ్చటం చూసిన మీనాక్షికి, నాట్యంపట్ల విరక్తి కలుగుతుంది. వేరేబ్రతుకు తెరువు చూసుకోవాలనుకుంటుంది.

పెయింటరుగా పనిచేస్తున్న చంద్రశేఖర్ (వెంకటేష్) మీనాక్షిని మంచి నర్తకిని చేయాలన్న పట్టుదలతో ఆమెలో మార్పుతీసుకొచ్చి ఉత్తమనర్తకిగా చేస్తాడు. మనదేశంలో నాట్యకళను అభ్యసించవచ్చిన అమెరికా యువతి షరాన్ లోవెన్ మీనాక్షిని అమెరికా తీసుకెళ్తానంటుంది. నాట్యకళలో ఉన్నతశిఖరాలందుకున్న మీనాక్షి, ఉత్తమకళకు గుర్తింపుగా "స్వర్ణకమలం" పొందే గొప్ప కళాకారుల అనుభూతిని పొందుతుంది.

అమెరికాకు వెళ్ళేసమయాన చంద్రశేఖర్ ప్రేమలేఖ అందటంతో, ప్రయాణం విరమించుకొని ప్రణయంతో చంద్రశేఖర్ హృదయంలో ఒదిగిపోతుంది మీనాక్షి. ఇదీ కథాంశం.

సంగీత, నృత్యభరితమైన ఈచిత్రంలో ఇళయరాజా మధురమైన సంగీతం, సృష్టి సుందరమైన నృత్యాలు వున్నాయి.

ఉగాది అవార్డులకూ కులాల అడ్డంకులా?

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా ఉగాదినాడు చలనచిత్ర పరిశ్రమకు ఎనలేని సేవచేసిన ఒక ప్రముఖుని ఎంపికచేసి, ఆయనకు 'రఘుపతి వెంకయ్య అవార్డు' పేరున పారితోషికం రూపాయలను బహూకరించడం ఆనవాయితీ. ఐతే, ఈ మారు ఆ అవార్డు ఎవరికీ ఇవ్వలేదు. కారణమేమిటా అరా తీస్తే, కొన్ని ఆసక్తిగొలిపే విషయాలు తెలిశాయి. ఈమారు ప్రముఖ దర్శక నిర్మాత పి. పుల్లయ్య అర్ధాంగి శాంతకుమారినిగాని, ప్రముఖ నిర్మాత బి. నాగిరెడ్డినిగాని, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఇంటూరి వెంకటేశ్వరరావును గాని ఎంపికచేయాలనుకున్నారట. చివరి ఇద్దరిపేర్లనూ ముఖ్యమంత్రి ఆమోదించలేదట. కులాలు అడ్డొచ్చాయి గనుకేమో. మొదటివ్యక్తి ఎవరైనా ఉగాదినాడు వేదికపైన పారితోషికంరూపాయల చెక్కు ఇచ్చి సత్కరించాలి. ఆ మొత్తం ఇవ్వడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అడ్డొచ్చిందట. అదీ విషయం! ★

చేపలపాండ్స్ లీజుకు

నెల్లూరు, నవాబుపేటలోవరల్ 12 ఎకరాల చేపలపాండ్స్ లీజుకు ఇవ్వబడును.

వి. కృష్ణారెడ్డి
సిపియం ఆఫీసు నెల్లూరు-3
ఫోన్: 6881

నెల్లూరు సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

S. C. No. 158/87

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుచ్చిరెడ్డిపాలెం -వాది

VS

యమ్. క్రిష్ణయ్య -ప్రతివాది

To.

మైనంపాటి క్రిష్ణయ్య
S/o వారయ్య సోమరాజుపల్లి గ్రామం బుచ్చిరెడ్డిపాలెం తాలూకా, నెల్లూరు జిల్లా

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా పై పేరుగల వాదికి రావలసిన బాకీమొత్తము రూ. 1886-90 పైసలు రాబట్టుకొనే నిమిత్తమై మీమీద దావా వేసియున్నారు. సదరు దావా నోటీసునిమిత్తం 8.8.88 తేదీకి వాయిదా వేయబడియున్నది. సదరు 8.8.88 తేదీన మీరు పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై ఆక్షేపణలున్న యెడల స్వయముగాని, వకీలు ద్వారాగానీ తెలుపుకొనవచ్చును. లేనియెడల సదరు కేసు మీ పరోక్షముగ తీర్మానింపబడును.

యమ్. గోపాలరావు.
-వాది అడ్వకేటు.

ప్రకటన

నెల్లూరు జిల్లా మనుబోలు మండలం కట్టువపల్లి గ్రామం పట్టా నెం: 41 సర్వే నం 88/2 గల మాగాణి విస్తీర్ణం 8.17 సెంట్లు మరియు పట్టా నెం: 63 సర్వే నెం: 90 గల మాగాణి 2.98 సెంట్లు మొత్తం 6.18 సెంట్లు నాగ్గమాటు పెర్నాటి కిరణ్ కుమార్ రెడ్డిగారు విక్రయము చేసికొని సదరు విక్రయ ధనము పూర్తిగా చెల్లించి స్వాధీన పరచుకొనియున్నారు. పైఆస్తిని ఎవరయినా ఏవిధమైన అన్యాక్రాంతములు చేసినప్పటికీ వాటికి నాగ్గయింటు బద్ధుడు కాడని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కె. రహీం దరెడ్డి
అడ్వకేటు -నెల్లూరు

నెల్లూరు 4 వ అ॥డి॥ము కోర్టులో

O. S. No. 348 of 1988

ఇండియన్ బ్యాంక్ — వాది

1. కృష్ణా ఏజన్సీస్, ప్రొప్రైటర్ పైరాజమాని యం. శేషయ్య, పురప్ శేషయ్య నాయుడు అంజనేయ స్వామి గుడివీధి సంతపేట, నెల్లూరు -ప్రతివాదులు
2. వి. రహీంద్ర S. O. వెంకయ్య బుచ్చిరెడ్డిపాలెం-నెల్లూరు జిల్లా

వాది తనకు రావలసిన రూ. 11444-95 లు రాబట్టుకొనుటకై వేసినదావా ప్రతివాదులకు నోటీసు నిమిత్తము 8-8-88 తేదీకి వాయిదా వేసియున్నారు. ప్రతివాదులు పై తేదీన ఉదయం 10-30 గంటలకు సదరు కోర్టులో నేరుగాగాని లేక వకీలుద్వారాగాని హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల ప్రతివాదుల పరోక్షములో విచారించి తీర్మానించబడును

-ఎస్. వెంకటసుబ్బారెడ్డి

In the Court of District Munsf, Gudur.
E.P. No. 55/87

O.S. No. 181/81

Bet. the State Bank of India by branch Managar, Gudur -Decree holder

And,

Katta Lakshmaiah and another -J.D. Rs.

The following immovable property will be sold by public auction in the Court of the District Munsif, Gudur on 1-8-1988 commencing from 10-30 A.M. bidders are welcome to bid at the auction:

Ac. 4-00 c (1 62 Hec.) of dry land comprised in patta No. 237 and survey No 932 situated in the village of Vindur, Gudur Mandalam, Nellore District in the registration jurisdiction of the Sub-Registrar of Gndur and District registrar of Nellore.

D.H.R. Value Rs. 8,000/-
Amin Value Rs. 48,000/-
T.K. SRINIVASAN,
Advocate for D.H.R.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట యేమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో మాకు (పోలిశెట్టి మధుసూదనమ్మ అను నేను నాకుమార్తె పి. సుచరిత) 2/3 భాగము నాకు హక్కు భుక్తము కలిగి మా స్వాధీనములో ఉంటూ ఉన్నది. సదరు ఆస్తిలో పోలిశెట్టి ముద్దుక్రిష్ణయ్య బుకింగ్ (Booking clerk in Rail way) క్లర్కు, నరసరావుపేట గారికి 1/3 భాగము మాత్రమే హక్కు కలిగియున్నది. సదరు ముద్దుక్రిష్ణయ్య, ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై, తనకు సర్వహక్కులు కలవని అమ్మింది పరాధీనము చేయుటకు ప్రయత్నించుచున్నారని, నాకు తెలియవచ్చినది సదరు ముద్దుక్రిష్ణయ్యకు, ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో 1/3 భాగము తప్ప ఇతర ఎలాంటి హక్కులేదు, అతను చేయు ఎలాంటి పరాధీనములు మాపై బద్ధగించవు చెల్లనేరవు.

షెడ్యూలు:- నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు కోవూరు S.R. కోవూరు పంచాయతి వార్డు నంబరు. 2 Door. No. 2-4-11 (LD Door No 2-4-9 తూర్పు మంగలిపేట మిద్దెఇల్లు, మరియు ఖాళీస్థలము నకు హద్దులు

తూ) పోలిశెట్టి కొండయ్యగారి ప్రహరీ గోడ (ద) పోలిశెట్టి కొండయ్యగారి ప్రహరీగోడ (ప) పోలిశెట్టి కొండయ్యగారి ప్రహరీగోడ (ఉ) పోలిశెట్టి కొండయ్య మరియు చినసుబ్బయ్యగారి ఉమ్మడిదారి కొంతవరకు మరియు చినసుబ్బయ్యగారి ఇల్లు, ఖాళీస్థలము కొంతవరకు

పై హద్దులలో సుమారు 8 అంకణములు గల మిద్దెఇల్లు, మరియు పెంకుటిల్లు, 12 అంకణముల ఖాళీస్థలము.

పోలిశెట్టి మధుసూదనమ్మ
పి. సుచరిత
D. No. 4-2-11 A
వేముల వారివీధి, మునిసిపల్ స్కూలు దగ్గర

పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

కాంగ్రెస్‌లో పెంచాపు ఉంటుండేవారు కాని అగ్రనాయకులనుండి ఏవో హామీలు పొందాలనేది అతని ఉద్దేశ్యంగావుంటుంది! గొప్పనాయకుడనే గుర్తింపుతో చేరాలనేది అతని అభిమతంగా వుంటుంది. చేరకముందే ఈ ధోరణిలోవున్న మనిషి చేరిన తర్వాత ఎట్లా తయారవుతాడో వూహించడం కష్టమేమీ కాదు.

మేగోటగారే సెలవిస్తారు. ఎవరినైనా పార్టీలో చేర్చుకోవలసిందేనట; కాని పార్టీ అధిపతి అవ్యక్తియొక్క నీతినిజాయితీలు, చిత్తశుద్ధి, పార్టీపట్ల అనురక్తి మున్నగు విషయాల్లో సంతృప్తి చెందితేగాని పార్టీ పదవి ఏదీ ఇవ్వగూడదట. శ్రీనివాసులు రెడ్డిగారి విషయంలోకూడా మేగోట నిర్వచించిన ఈ ప్రమాణాలు వర్తింరాలగదా: ఇంతకూ గోపాలకృష్ణారెడ్డి వుద్దేశ్యం శ్రీనివాసులురెడ్డిని పార్టీలో నామమాత్ర సభ్యుడుగా చేర్చుకొని, అతని ప్రవర్తన కొంతకాలంపాటు పరీక్షించిన తర్వాతగాని పార్టీ పదవి ఏదీ ఇవ్వగూడదనేదే అయితే దానికి అభ్యంతరమేముంది? పురాతంగా పత్రికాప్రకటన చేయడంకాదు, తన పరరులకు శ్రీనివాసులురెడ్డిని హెచ్చరించమనండి తెలుస్తుంది!

మేగోట ప్రకటన సెంట్రల్ బ్యాంకి ద్వారా పత్రికలవారికి బట్వాడా కావడం గమనార్హమైన ఒక విశేషం!

ధర్మసత్రాలు, సానికొంపలకుకూడా స్వేచ్ఛగా రాకపోకలుసాగించే వీలుండదు. అటువంటిది కాంగ్రెస్ మహాసంస్థను అంతకంటే హీనంగా దిగజార్చడం పార్టీపట్ల అకుంఠితమైన భక్తిప్రపత్తులుగలవారికి బాధాకరంగానే వుంటుంది.

ప్రకటనల వినోదం

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకికి సంబంధించి అధ్యక్షుడు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, డైరెక్టరు శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారల పత్రికా ప్రకటనల సంవాదం వినోదంగా ప్రారంభమై మొహం మొత్తేటట్లుకు చేరుకున్నది. ఈ రోజు ఒకరి ప్రకటనవస్తే, రేపు దానికి ఇంకొకరి జవాబు; ఆ జవాబుకు మళ్ళీ ప్రతిజవాబు: ఆ ప్రతిజవాబుకు మరురోజు ఒక సవాలు. ఈవిధంగా దినపత్రికలను పీరిద్దరూ గుత్తకు తీసుకున్నారా అనిపిస్తుంది. పత్రికాపిలేఖరులకూ ఇదొక సరదా అయినట్లుంది. నిత్యం ఇదువుటసీ సందర్శిస్తూ ప్రకటనలు అందుకుంటూ నారదుడి పాత్రను వారు దిగ్విజయంగా నిర్వర్తిస్తున్నారు! పాత్రికేయులంటే కలియుగ నారదులనిగదా కొందరి నిర్వచనం!

ఈ ప్రకటనలయుద్ధం జుగుప్సాకరంగా తయారైంది. వాటివల్ల తెగేదీలేదు తెల్లవారేదీలేదు; వాటికి ఇదువుడూ స్వస్తి చెప్పడం బాగుంటుంది. వ్యక్తిగతమైన అవినీతులసంగతి అటుంచండి; అధికార దుర్వినియోగంలో ఒకరినొకరు ఆక్షేపణ చేసుకునేస్థితిలో వున్నారా అని ప్రశ్న. లోతుగా విచారిస్తే లేదనే సమాధానమే వస్తుంది.

అధ్యక్షుడు శ్రీ చంద్రమోహనరెడ్డిని పదవినుండి తొలగించడానికి తెలుగుదేశం కుట్రపన్నుతున్నదనేది నిర్వివాదం. వివేకానందరెడ్డి ఆందోళనసైతం రాజకీయమైనదేననుటకు సందేహంలేదు. రాజకీయం నాకుండే బ్యాంకు పాలనకు సంబంధించి దొంగకు తేలుకుట్టినట్లు గుట్టుగా వుండవలసిన వివేకానందరెడ్డి సువర్ణాదంశం కితం మాత్రమే అధ్యక్షుడై, ఇంకా బ్యాంకిదుటి స్మార్తిగా ... చంద్రమోహనరెడ్డి శ్రీనివాసులురెడ్డి మేనల్లుడు కాబట్టి చంద్రమోహనునూడా వ్యాపారంలోగాని, ఎత్తుకు పైఎత్తులోగాని వీనూహ్యుం వెనుకబడేతరం లేదనుకోండి!

కాని ఆనంవారి బ్యాంక దుష్పరిపాలనను ఆక్షేపించేటను తన సల్పాలవి ఏపాటిదో చంద్రమోహనరెడ్డి ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవడం అవసరం. గ్రేసి డెటుఅయిన కొద్ది కాలంలో తనపాలనలో బ్యాంకి మంచిస్థితికి వస్తుందనే పడిభాష్యాన్ని చంద్రమోహన కల్పించగలిగాడని బ్యాంకి సంగతులు తెలిసినవారు చెప్తారు. కానిశ్రీనివాసులురెడ్డి పినాకైతే తన స్వంత సేనను పెట్టుకొని ప్రభుత్వంమీద ధ్వజం ప్రారంభించాడో, అరోజునుండి చంద్రమోహన పరిపాలనకూడా గాడి తప్పిందని అంటారు. అసలు పేరుకు ప్రెసిడెంటు చంద్రమోహన అని, పెత్తనమంతా డాక్టర్ కుమారరెడ్డి వంటి ఒకరిద్దరిదని అంటారు. ఒక చిన్నసంగతి. ప్రెసిడెంటుకు బ్యాంకికారువుంది; అది మామూలే. కాని మరొక ఇద్దరు డైరెక్టర్లకు చెరి ఒక జీపు వారి స్వంతవాడకానికి బ్యాంకు ఖర్చుతో ఎందుకివ్వాలి? దీనినేమంటాం? విలువుపెట్టగలిగితే ఇటువంటివెన్నో!

నా వుద్దేశ్యం చంద్రమోహన తప్పు లెన్నడంకాదు. అధికార రాజకీయాలలో మెండటగా అడుగుపెట్టిన తాను నీతి నిజాయితీ పడుతనిపించుకొని, ఇజ్జల భవిష్యత్తుకు బాటవేసుకోమని కోరడమే! బ్యాంకి పరిస్థితి దిగజారిపోతున్నదంటున్నారు. ఆనంవారి చేతినుండి బ్యాంకి విముక్తమయ్యేటప్పటికి గడువుదాటిపోయి వసూలు ఆశ ఇసుమంతకూడాలేని బకాయీలు ఏడెనిమిదికోట్లు; ఈ సంవత్సరకాలంలో గడువుమీరిన బకాయీలు మరో రెండు మూడు కోట్లు వుండవచ్చు. కొత్త బకాయీలలో కొంత వసూలుఅవుతుందనుకున్నా బ్యాంకి ధనం దాదాపు తొమ్మిది పది కోట్ల రూపాయలు గోవిందకొట్టిందని అనుకోవచ్చు. రాజకీయ వివాదాలతో శక్తిని, కాలాన్ని వ్యర్థంచేసేబదులు బ్యాంకిని ఈ వూబిలోనుండి పైకిలాగగలిగితే చంద్రమోహన అధ్యక్షత సార్థకంగా, ఆయనకు కీర్తిదాయకంగా వుంటుంది.

కలెక్టరు

(2వ పేజీ తరువాయి)

దూరంగా వుంచడంలో, రాజకీయవాదులను అమడదూరంలో నిలబెట్టడంలో ఆయన కాయనేసాటి. నిత్యంవిదొక కొత్తపథకం చేపట్టడంలోనో, కొత్త ప్రభుత్వశాఖను వాళనచేయడంలోనో నిద్రాహారాలుమాని పనిచేస్తుంటాడు.

అయితే ఇంత దృఢసంకల్పత్వం, స్థిర దృక్పథం, చిత్తశుద్ధి, నిజాయితీ కలిగి కూడా కలెక్టరుగా ఆయన ఇటు ప్రజల మన్ననలను, అటు అధికార్ల, సిబ్బంది సహకారాన్ని పొందలేకపోతున్నారు. పైపెచ్చు పెద్దపెద్ద అధికారులుకూడా ఆయన క్రింద పనిచేయ-నికి సందేహిస్తున్నారు. సెలవులుపెట్టి పారిపోతున్నారు; ముళ్ళమీద వున్నట్లు వుంటున్నారు.

డాక్టర్ మహాపాత్రో కలెక్టరుగా ఛార్జి తీసుకున్నరోజునుంచే మొదలైంది ఈ ధోరణి. ఈ పేడాదికాలంలో, జిల్లానుంచి బదిలీఅయి వెళ్ళిన లేక సెలవుపై వెళ్ళిన ప్రతి జిల్లాస్థాయి అధికారి 'నేరం' కలెక్టరుపైనే తోస్తున్నారు.

జిల్లా పరిషత్ సమావేశంలో పది నెలల ఏడెట్ల కవిను కింటపరంచాదెన్న కాలతో వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ వాసుదేవరెడ్డి అప్పటికప్పుడు సెలవుపెట్టి వెళ్ళిపోయారు. డి. ఆర్. ఒ. శ్రీ వెంకట్రామయ్య, అతర్వాత వచ్చిన లక్ష్మీనారాయణ కలెక్టరుతో పొత్తు పొసగక బాధపడ్డవాళ్ళే. డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎం. డి. శ్రీ వెంకటేశ్వరరావు కలెక్టర్ తనను హీనంగా చూశాడన్న ఆవేదనతో రాత్రికిరాత్రి సెలవుకూడా పెట్టకుండా ఊళ్ళవిడిచి వెళ్ళిపోయారు. షెడ్యూలు కులాల సహకారసంఘం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ప్రసాదరావు పరిస్థితిఅంతే; డి. ఆర్. డి. ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ నాగేశ్వరరావు, కలెక్టర్‌తో సహజీవనంచేయలేక సాగనంపబడినవాడే. లోకజ్ఞం తెలియకపోయినా నిజాయితీ విషయంలో మహాపాత్రో వరిదే నిప్పువంటివాడిన్నిండుకున్న హుజూర్ సిరస్తదార్ శ్రీ పద్మనాభదాసు కోరి బదిలీచేయించుకొని పోదలకూడు ఎం. ఆర్. ఒ. వంటి అప్రధాన పదవినిస్వీకరించారు.

డి. ఆర్. ఓ. గా శ్రీ రంగారావుగారు వచ్చి ఆరునెలలు కాలేదు. ఆయన అప్పుడే బదిలీచేయించుకొని వెళ్ళిపోయారు. ఇక్కడి కలెక్టరు అయిష్టతే కారణమట.

ఇవన్నీ అటుంచండి - ఇప్పుడు జాయింటు కలెక్టర్ శ్రీ ఎస్. పి. సింగ్ కూడా హఠాత్తుగా సెలవుచీటిగోకి పాట్నా వెళ్ళిపోయారు. క్షేత్రకాలంగల చిత్తూరుకిరం వాల నిర్వాహణలో కలెక్టర్ తనను అవమానించేసుకున్నారని, తోటి ఐ ఎ ఎస్ అధికారిననే గుర్తింపుకూడా చూపలేదని ఆయన బాధపడినట్లు చెప్తున్నారు. శ్రీ ఎస్. పి. సింగ్ వివాదరహితుడైన అధికారి. సహజంగానే నిజాయితీపరుడు. బీహారువాడైనా, తెలుగు నేర్చుకొని సాధారణ ప్రజలతోకూడా ఎంతో అప్యాయంగా మాట్లాడేవాడు. ఐ ఎ ఎస్ అధికారినన్న దేషజా, గర్వం ఆయనలో మచ్చుకు కన్పించేవికావు. అటువంటి మంచి అధికారిని నెల్లూరు కోల్పోయింది.

జిల్లా ప్రజాపరిషత్ డిడిటి కూడా "శిక్షణనిమిత్తం" రెండునెలల సెలవుపై వెళ్ళిపోతున్నారట. మొత్తంమీద జిల్లాలో ఏ అధికారి ఒక్కసంవత్సరంకూడా సాఫీగా పనిచేయలేకపోతున్నారు. ఇంకొకప్రక్క రెవిన్యూ సిబ్బందిలో తీవ్రమైన అసంతృప్తి పేరుకొనిపోతున్నది. తుపాన్లు, కరువులు, వివిపిల పర్యటనల సందర్భాలలో ఇల్లువాకిలి మర్చిపోయి రాత్రింబవళ్ళు పనిచేసే తమను అల్పస్వల్ప విషయాలపై వేధిస్తున్నారని, అలివిమాలిన పనులు అప్పజెప్పి అదుకుంటున్నారని వీరి ఆవేదన.

ఏది ఏమైతేనేం, కలెక్టరుకు; సిబ్బంది, అధికార్లకుమధ్య పచ్చగడ్డి భగ్గుమంటున్నది. జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి వంటి అనధికార ముఖ్యులుకూడా కలెక్టరుతో చెప్పలేని, పైకి చెప్పకుండే పడవుపోతుందని తైర్యం వుండిపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు, లాము ఎవరికి చెప్పుకునీ ప్రయోజనంలేదని అధికార్ల ఉద్యోగాలు విడిచిపోతుంటే, సిబ్బంది నోరుకట్టేసుకొని వుంటున్నారు.

జిల్లా అభివృద్ధిపట్ల, జిల్లా సమస్యల పట్ల ఎంతో మంచి అవగాహన, నిజాయితీగా, నిర్భీతిగా పనిచేసేతత్వం, చిత్తశుద్ధిగల్గిన కలెక్టరుగారు. క్రింది ఉద్యోగులపై తనవైఖరి ఒకసారి పునఃపరిశీలన చేసుకోవడం మంచిదనుకుంటాము. గొంతుమీద కత్తిపెట్టి పనిచేయించేదానికీ; అభిమానంతో పని పూరమాయించేదానికీ చలి తాలలో చాలా వ్యత్యాసం వుంటుందికదా! అందరి సహకారంలేకుండా ఒక్కరు చేయగలిగిందేముంది? ★

స్పిన్నింగ్ మిల్లు

(1వ పేజీ తరువాయి)

[illegible]

స్వర్ణకమలం

(9వ పేజీ తరువాయి)

[illegible]

తార స్వార్థం

[illegible]

సినిమా వార్తలు

(9వ పేజీ తరువాయి)

[illegible]

బిజీ అవుతూన్న జయసుధ

[illegible]

స్థలము అమ్మబడును

[illegible] "డి" బ్లాకులో 6 వ ప్లాటు 60 అంకణములు [illegible] అమ్మబడును. వివరములకు ఫోను 4228

-ఎ. ప్రసాదరావు
15/248 బృందావనం
నెల్లూరు-524001

ధర్మవరం జిల్లా మునసబు కోర్టులో

E P 138/87

O S 86/86

శ్రీ అనంత గ్రామీణ బ్యాంకు ధర్మవరం -వాది

సాకే రామన్న -ప్రతివాది

వేలం ప్రకటన

ప్రతివాది యొక్క షెడ్యూలు దాఖలా ఆస్తిని 17-8-88 తేది కోర్టు వారిచే బహిరంగముగా వేలంవేయబడును. కొనదలచిన వారు వేలంపాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

ధర్మవరం తాలూకా మల్లాకాలవ గ్రామం పొలములోని ఆస్తిని:

1) స. నెం. S No. 301-7: 2.42 సెంట్లు. (0. 979 హెక్టార్లు)

ధర్మవరం -డి.డి. నారాయణరావు.
16.7.88 -అడ్వొకేటు

నెల్లూరు సబార్డినేట్ జడ్జివారి కోర్టులో

S C No: 17/1988

[illegible] వెంకటమోహన్‌రావు -వాది

V S

[illegible] వేణుగోపాలరెడ్డి -ప్రతివాది

S/o వెంకురెడ్డి [illegible]పల్లి గ్రామం

Via [illegible]పల్లి వెంకటాచలం మండలం -నెల్లూరుజిల్లా

[illegible] 26-8-88 తేది 10 గంటలకు పై కోర్టువారి ఎదుట [illegible]

డి.వి. సుబ్బారావు
-వాదివరపు అడ్వొకేటు



18 తేది ఉదయం ఉదయగిరిలో వసలా ట్రాన్స్‌పోర్టు లారీ అగివున్న వ్యాన్‌ను గుద్దుకొని బీభత్సం సృష్టించిన దృశ్యం. ఈ ప్రమాదంలో ఒక యువకుడు మరణించాడు; ఒక మనిషికి తలపగిలింది; నలుగురికి బలమైన గాయాలు తగిలాయి.

కాలేజీసీట్లు

(5వ పేజీ కొరవ)

కాలేజీలంటూ మర్చిపోవాలి; లేకుంటే పది వేలు, పదిహేనువేలు ముడుపులు చెల్లించి ప్రైవేటు రెసిడెన్షియల్ కాలేజీలలో చేరి పోవాలి. మనలో ఎందరికి అంత స్తోమత వుంది? అది లేనివారి పిల్లల భవిష్యత్ ఏమిటి? వారు ఏదు:ఖాలు కావలసిందేనా? ఎన్టీ రామారావుపై పిచ్చి అభిమానంతో ఆయన సభలకు ఎగబడి హాజరై, జెండాలు 'భుజాన పెట్టుకుని మోసినందుకు' తెలుగు దేశం ప్రభుత్వం వారినింత ఘోరంగా శిక్షించడం న్యాయమా?

డిగ్రీ తరగతుల పరిస్థితికూడా ఇంతే ఘోరంగా వుంది. డి కె డబ్ల్యు కాలేజిలో 292 సీట్లున్నాయట. 592 మంది దరఖాస్తులు చేశారు. సర్వోదయలో బి ఎస్ సి ఎం పి సి గ్రూపుకు 36 సీట్లుంటే 467 మంది పోటీ పడుతున్నారు. ముఖ్యంగా హెచ్ ఇ పి గ్రూపుకు ఎప్పుడూ పిల్చి సీట్లిచ్చే వారు; ఈసారి 20 సీట్లకు 206 మంది ఎగబడుతున్నారు. ఎ. ఇ. ఎస్. గ్రూపుల సీట్లకైతే లెక్కే చెప్పలేకున్నాము. సర్వోదయ, వి ఆర్ సి, వేణుగోపాలస్వామి కాలేజీలన్నింటిలోనూ బి కాం సీట్లకు ఇబ్బడిగా మందికి పైగా ఆత్రంతో ఎదురుచూస్తున్నారు. బి ఎ, బి ఎస్ సి, బికాం లకు కలిసి సర్వోదయలో మొత్తం 411 సీట్లకు 1846 దరఖాస్తులు వచ్చాయట. వి ఆర్ సి లో బికాంకు 264 సీట్లున్నాయి; 600 మందికి పైన అప్లయి చేశారు. బి ఎస్ సి ఎం పి సి సీట్లు 72. దరఖాస్తులు 800 పైమాటే; మొత్తంమీద వుండేది 544 సీట్లు. దరఖాస్తులు చూస్తే వేలసంఖ్య వస్తున్నది. పదేసి మందికేదే బి జెడ్ సి, హెచ్. ఇ. పి. వంటి కోర్సులను అసలు రద్దుచేసి పారేశారట.

మూలిగేనక్కమీద తాటికాయ విసిరి నట్లు, ఈవెనింగ్ కాలేజిని రద్దు చేసిపారేశారు. వి ఆర్ ఈవెనింగ్ కాలేజి అంటే, రాష్ట్రంలో కొన్ని వందల మామూలు కాలేజీలకంటే పెద్దది. మొత్తం 2500 మంది విద్యార్థినీ విద్యార్థులున్నారు ఇక్కడ. అటువంటి కాలేజిని ఒక్క కలం పోటుతో రద్దుచేసిపారేస్తే, వారంతా ఏమై పోవాలి. ఇంటర్మీడియెట్ వరకు హైకోర్టు స్టే ఇచ్చింది. డిగ్రీవారి పరిస్థితి అయోమయమే!

డైరెక్టర్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ శ్రీమతి వసంతా షి 20 తేది నెల్లూరు వచ్చారు. ఎబివిపి అధ్యక్షుడు శ్రీ చంద్ర శేఖరరాజు ఆమెను కలిసి పరిస్థితి విన్నవిస్తే, సరైన సమాధానం రాలేదట. ఎన్టీ ఆర్ వంటి మూర్ఖశిఖామణి పరిపాలనలో అధికారులకు స్వయం నిర్ణయాలు తీసుకునే సాహసం ఎక్కడ వుంటుంది?

ఏది ఏమైనా కాలేజి విద్యార్థుల భవిష్యత్ పెద్ద ప్రమాదంలో పడిపోయింది. విద్యార్థి సంఘాలన్నీ కలిసి కట్టుగా ఆందోళనచేసి ప్రభుత్వం మెడలు వంచకుంటే అన్యాయం జరిగిపోతుంది.

అప్పుడు - పదవులకు, ప్రచారాలకు ముందు నిల్చే కాంగ్రెస్ విద్యార్థిసంఘము, దాని నాయకులు ఈ విషయంలో ఏమి చేస్తున్నట్లు? ★

జిల్లావార్తలు

(6 వ పేజీ కొరవ)

గింజలు, గిన్నెలు గిన్నెలను మన్నె పోలీసుల సహకారంతో స్వాధీనం చేసుకున్నది పీకిపారేసి; రహదారికి విముక్తి కల్పించారు. 11 తేదినాడు మొదలుపెట్టారీకార్యక్రమం. వెల్డింగ్ షాపులు, బంకులు, దుకాణాలు మొదలైన సకలసామగ్రి ఆక్రమణలను పెకిలి పారేయడం 15 తేది వరకూ కొనసాగించారు. మొహమాటాలకు పోలేదు; ఎవరినీ లెక్కచెయ్యలేదు.

రేకులు, స్లాబులువేసి కట్టించినవికూడా. వకీలు క్రిష్ణయ్యగారి కాంపౌండ్‌సహా. కొట్టి అవతలపారేశారు. ఇంకా కొన్ని మందుల షాపులు స్టేలో వున్నాయట. అవికూడా ఈ నెలాఖరువరకే అంటున్నారు.

పాత సినిమాహాలు నుండి పోస్టు ఆఫీసు రోడ్డువరకు నడుస్తూ వెళ్ళడానికి వీలు లేది కాదు, బస్సులు పోవడం నానాయాతనగా వుండేది. ఈ మధ్యతో రోడ్డు బాగు పడింది; విశాలంగా, పరిశుభ్రంగా వుంది. సర్వాంగ సుందరంగా మనుబోలువద్ద యువకులు, విద్యార్థులు, హర్షం అనిపించు కుంటున్నారు. కోర్టులో షుమారు 15 ఏళ్ళుగా రాజ్యమేలుతున్న ఆక్రమణలు, చెప్పలేనన్ని, నానాగుడారాల తొలగింపు ఇంత ఆక్రమణలు తొలగించడంవల్ల ప్రజలకు ఎంతోమేలుజరిగింది. అధికార్లూ, నాయకులూ దృఢంగావుంటే ఏదైనా క్షణాల్లో జరిగిపోతుందిగదా!

కోవూరు మండల యు. టి. ఎఫ్.

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు. టి. ఎఫ్.) కోవూరు మండల శాఖ అధ్యక్షుడుగా శ్రీ ఎం డి. అబ్దుల్ రసూల్, ఉపాధ్యక్షుడుగా శ్రీ టి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. డి. మనోహరం, కార్యదర్శిగా శ్రీ వి. జగన్మోహన రావు ఎన్నికైనారు. ★

•• సంస్మరణ



జననం : 27-11-1927

మరణం : 25-7-1987

సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారు

శ్రీ శ్రీనివాసా ట్రాక్టర్ స్పేర్ పార్ట్స్ - నెల్లూరు

జ్యోతి ఆటోమోబైల్స్ - నెల్లూరు.

పరమపదించి 25-7-88 తేదికి సంవత్సరం గడచినది

ప్రథమ వర్ధంతి

సందర్భములో వారి ఆత్మశాంతికై

భగవంతుని ప్రార్థిస్తున్నాము.

భార్య : శ్రీదేవమ్మ

కుమారులు : జనార్ధనరెడ్డి, వేణుగోపాలరెడ్డి, మధుసూదనరెడ్డి, రవి ప్రసాద్ రెడ్డి

కోడళ్లు : ఇందిర, అనిత

కుమార్తె ; పద్మావతమ్మ; అల్లుడు : గోపాలరెడ్డి

మరియు మనుమళ్ళు, మనుమరాళ్ళు.

ARCHANA (578) - Nellore

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001